సంపుటం- 49 సంచిక 293

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

మంగళవారం 29-1-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయాపైసలు

ఆంధ్ర పత్రిక వారి చందాలు

సంవత్సరం చందా	...	13 00
అర్ధ సంవత్సరం చందా	...	6 50
విడి ప్రతి	...	25
భారతి (సాహిత్య మాసపత్రిక)		
సంవత్సరం చందా	...	12 00
అర్ధ సంవత్సరం చందా	...	6 00
విడి ప్రతి	...	1 00



ఆయుధోత్పత్తిఅభివృద్ధికికృషి:త్వరలోఅమెరికన్ నిపుణుల బృందం రాక

భారతప్రభుత్వ ఆహ్వానంపై బయలు దేరుతున్నట్లు వాషింగ్టన్ ప్రకటన

వాషింగ్టన్, జనవరి 28 :

వచ్చేనెల మొదటిభాగంలో అమెరికానుంచి ఆయుధోత్పత్తినిపుణులు భారతదేశానికి వస్తున్నారు. భారతదేశంలో ఆయుధోత్పత్తి విస్తరణ విషయమై వీరు చర్చలు జరుపుతారు.

అమెరికా వైదేశికశాఖవారు నేడు ఈ విషయాన్ని వెల్లడిస్తూ చేసిన ఒక ప్రకటనలో "భారతదేశం ఆయుధాలకు అవసరం పెరిగినందువల్ల రక్షణ ఉత్పత్తిని పెంచడానికిగల సర్వావకాశాలను ఈ నిపుణులు పరిశీలిస్తారు. భారతప్రభుత్వం అభ్యర్థనపై వీరు అక్కడికి వెడుతున్నారు" అని పేర్కొనబడింది.

చైనా దురాక్రమణవల్ల భారతదేశంలో ఏర్పడ్డ పరిస్థితిని తట్టుకోడానికి అమెరికా చేస్తున్న సహాయము, కృషిలో భాగంగానే ఈ నిపుణులు రావడం జరుగుతున్నది. ఈ నిపుణబృందం భారతదేశంలో కొన్నివారాలపాటు వుండవచ్చునని గూడా స్టేట్ శాఖవారు ప్రకటించారు.

ఇంతవరకు 6 కోట్లు

చైనాతో యుద్ధం ప్రారంభమైన తర్వాత అమెరికా ఆయుధాలలోనూ 60 మిలియన్ డాలర్ల సహాయాన్ని తేలూరుపట్లు అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్‌రస్క్ నిన్న సెనెట్ బ్రాడ్‌కాస్టింగ్ సెలెక్ట్ కమిటీలో వెల్లడి చేశారు. ఈసహాయం చాలా "సామాన్య"మైనదని, ఇందులోనూ వదాతి ఆయుధాలు, పర్వత యుద్ధాలలో పనికివచ్చే ఆయుధాలు, పరికరాలు సరఫరా చేయబడినట్లు ఆయన తెలియచేశారు.

అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియాలు సమిష్టిగా సంపుతున్న సైనికబృందం భారతదేశం రక్షణ వ్యవహారాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తుందని, పరిశీలించి పాశ్చాత్యరాజ్యాలు, ఈ విషయంలో ఏమిచేయాలో సూచిస్తుందని శ్రీరస్క్ తెలియజేశారు.

భారతదేశానికి జరగవలసిన దీర్ఘకాలిక సహాయం ముందుజరిగే మంతనాలవల్ల, పరిశీలనవల్ల తేలుతుంది అని గూడా ఆయన చెప్పారు.

అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియాల తరఫున పన్నున్న సైనికబృందంలో 14 మంది సభ్యులు వుంటారు. ఇందులో 7 గురు అమెరికన్‌లు; ముగ్గురు బ్రిటన్‌నుంచి వస్తారు. కెనడా నుంచి ఇద్దరు, ఆస్ట్రేలియా నుంచి ఇద్దరు వస్తారు. ఆస్ట్రేలియానుంచి వచ్చే నిపుణులు అప్పుడే భారత్‌కు బయలు దేరారు.

విమాన సంరక్షణ

ఈ ప్రతినిధివర్గం ముఖ్యంగా భారత్‌పై చైనా విమాన దండయాత్రచేసే, అమెరికా మొదలైన రాజ్యాలు చేయగల సహాయాన్ని సమకూర్చగల విమాన సంరక్షణను గూర్చి పరిశీలిస్తుంది. ఈ అలోచన పైరాజ్యాలకు, శ్రీ నెహ్రూ, శ్రీ కెనెడీల మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలద్వారా విడుదలినట్లు వాషింగ్టన్ వార్తాసంస్థ తెలియజేస్తున్నది. భారతదేశానికి విమానరక్షణ అవసరం ఇంకా భావిస్తున్నగీ లేదీ తెలియగోరుతూ, ఈ విషయంలో భారతదేశం అవసరాలనుగురించి సాంకేతిక పరిజ్ఞానం అవసరమా, కాదా అని శ్రీ కెనెడీ గూడువారాల క్రిందట భారత ప్రధానికి వ్రాశారు. అందుకు ప్రత్యుత్తరంగా శ్రీ నెహ్రూ ఈ పరిశీలనం వెంటనే అవసరమని అభ్యర్థించారు.



కంబోడియా రాజ్యాధిపతి ప్రిన్స్ సిహనౌక్‌కు, వారి సతీమణికి రాష్ట్రపతి, ప్రధాని, ఉపరాష్ట్రపతి ప్రభృతులు స్వాగతం చెబుతున్న దృశ్యం.

ఉత్తరబోర్నియో సారవాక్ లకు బ్రిటిష్ పారాట్రూపర్ల తరలింపు

సరిహద్దుల్లో ఇండోనీసియన్ సేనల ఉనికి పలితం

బ్రూనీదారు, జనవరి 28 :

బ్రిటన్‌కు చెందిన ప్రత్యేకపు ఎయిర్ సర్విస్ రెజిమెంట్ యోధులను గాలిగుమ్మటాలద్వారా బోర్నియో అటవీ ప్రాంతాలలో జారవిడిచారు. ఇండోనీసియాను ఆనుకొని వున్న ఉత్తర బోర్నియో, సారవాక్ ప్రాంతాలలో ఇండోనీసియా వలంటీర్లు వున్నట్లు సమాచారం అందగానే బ్రిటన్ పైదళ్ళు తీసుకొన్నట్లు సైనికవర్గాలు వెల్లడించినవి.

మలేలో కమ్యూనిస్టు నిర్మూలన కార్యక్రమంలో ఈ దళం పాల్గొని విశేషఖ్యాతి నార్జించింది. వీరిని సింగపూర్‌నుంచి రప్పించి బోర్నియో ప్రాంతాలకు తరలించినట్లు తెలుస్తున్నది.

ఇండోనీసియా "ఉపద్రవకరమైన" ప్రవర్తనగాలు చేస్తూ వున్నందువల్ల బోర్నియో ప్రాంతాలలోని బ్రిటిష్ సైన్యాలన్నీ పతకర్ సర్వసంసిద్ధమై వుండాలని హెచ్చరించబడినవి.

బ్రూనీ-సెలీలో క్రిందటివెల తిరుగుబాటు యత్నం జరిగింది. అచ్చటి సెరియా చమురు కేంద్రంలో వుంచబడిన హైలాండర్స్ దళం ఉత్తర బోర్నియోలోని జెస్సెల్టన్‌కు, సారవాక్‌లోని కెలబిట్ ఉన్నతప్రదేశానికి తరలించబడినట్లు సైనికవర్గాలే తెలియజేసినవి.

బ్రూనీ నిప్పువనాయకులలో ఒకరైన హాజీ అర్జాద్ ఉత్తరసారక్‌లోని రింబాంగ్ ప్రాంతంలో సెక్యూరిటీ దళాలను తనకులాసాలోంగిడ్లోయినట్లు ఇక్కడి పోలీసు ప్రతినిధి తెలియజేశారు.

మలయాసుంచి యార్క్షయర్ శరిఫ్నిల్ దళం సెరియాకు త్వరలో వెళ్ళనున్నదని, వారిక్కడకు చేరగానే హైలాండర్స్‌దళం తిరిగి వస్తుందని అనుకొంటున్నారు.

తూర్పు లసియాకు పయనం కావడానికి బ్రిటన్‌లో 2000 మంది సైనికులు సర్వసంసిద్ధులైనట్లు తెలిసింది. సింగపూర్‌లోని బ్రిటిష్ సైనిక ప్రతినిధులు ఈ విషయాన్ని ధృవపరచలేదు.

విదేశాంగమంత్రి వ్యాఖ్య

జకర్తా, జనవరి 28: ఇండోనీసియా సైన్య నిర్మాణంపై విదేశాలలో చెయ్యబడుతున్న హెచ్చరికలు తమను కలవరపరుచున్నవని విదేశాంగమంత్రి డాక్టర్ సుబాంద్రియో నేడిక్కడ విలేఖరులగోష్ఠిలో పేర్కొన్నారు.

తమ జాతికి ఇండోనీసియా సైనిక పాటవం కంటె ఆస్ట్రేలియా రక్షణ దళాల పటిమ అధికమని ఆయన పేర్కొన్నారు. ఇండోనీసియా చాలాకాలంగా తమ రక్షణ దళాలను వృద్ధిపరచుకొంటున్నదని, అయితే జరగవలసిన కృషి ఇంకా వున్నదని ఆయన పేర్కొన్నారు.

చైనా భారత్ సరిహద్దు వివాదంపై శ్రీ నెహ్రూతో సంభాషించడం నిమిత్తం డాక్టర్ సుబాంద్రియో నేడు విమానంలో న్యూఢిల్లీకి బయల్దేరి వెళ్ళారు.

కార్మికులలో క్షయ నేత్రవ్యాధుల ఆధిక్యం

ఉద్యోగుల భీమాసంస్థ పరిశీలన వివరాలు

న్యూఢిల్లీ, జనవరి 28: 1960-61 సంవత్సరంలో దేశంలోని పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులలో క్షయ, నేత్రవ్యాధులు, చర్మవ్యాధులు మొదలైనవి హెచ్చుగా కనిపించినట్లు ఉద్యోగుల భీమాసంస్థ తెలియజేసింది.

వృత్తిసంబంధమైన విడిదుకులలోనైన 15 లక్షలమంది కార్మికులను గూర్చి దర్యాప్తు జరిపిన మీదట భీమాసంస్థ ఈ నిర్ణయానికి వచ్చింది.

1960-61 లో 18,967 మందికి క్షయవ్యాధి సోకినట్లు ఈ దర్యాప్తులో తేలింది. అంటే ప్రతి వెయ్యిమందిలోనూ 60 మంది వ్యాధిగ్రస్తులయ్యారన్నమాట. ఇదివరకు సంవత్సరం వెయ్యికి 11.5 మంది మాత్రమే వ్యాధిగ్రస్తులయ్యారు. నేత్రవ్యాధులు 1,31,766 మందికి వచ్చాయి. అంటే వెయ్యికి 87.56 మందికి అని వచ్చాయన్నమాట. క్రితం సంవత్సరం వెయ్యికి 80 మందికి మాత్రమే ఈ వ్యాధులు పోకాయి.

2½ లక్షలకుపైగా కార్మికులకు చర్మవ్యాధులు వచ్చాయి. గతసంవత్సరం ఈ వ్యాధులు వెయ్యికి 157 మందికివస్తే, ఈ ఏడు 170 మందికి వచ్చాయి.

అన్నిరకాల విదేశనాలు, ఫారిన్ బ్రైటిస్, టాన్‌సిలైటిస్, జలుబు, జీర్ణకోశవ్యాధులు, కీళ్లనొప్పులు మొదలైనవికూడా ఎక్కువ అయ్యాయి.

"శీతజ్వరం గత మూడు సంవత్సరాల గానూ ఎక్కువమందికి తగులుతోంది. 1968-59 లో వెయ్యికి 170 మందికి ఈ జ్వరంవస్తే, 1959-60 లో 216 కి 1930-61 లో 259 మందికి వచ్చింది. ఈ ఏడు 3,44,014 మంది శీతజ్వరపీడితులయ్యారు." అని బీమాసంస్థ నివేదిక తెల్పుతోంది.

మలేరియా జ్వరం వ్యాప్తి తగ్గుతోందని, 1958-59 లో వెయ్యికి 101 మందికి ఈ జ్వరంవస్తే, 1960-61 లో 71 మందికి మాత్రమే వచ్చిందనికూడా నివేదిక తెలియజేస్తోంది. ఈ ఏడు 1,07,220 మందికి మలేరియా వగైరా

రక్తదానానికి
మీ పేరును
రిజిస్టరు
చేసుకోండి

కృష్ణాజిల్లా కాంగ్రెసు కొన్నివారాలపాటు దేశంలో ఉంటుందట

విచారణకు 30 న శ్రీ భార్గవ రాక

హైదరాబాద్, జనవరి 28 : కృష్ణాజిల్లా కాంగ్రెసు వ్యవహారాలను పరిశీలించడానికి అఖిలభారత కాంగ్రెసు ప్రతినిధి శ్రీ భార్గవ ఈనెల 30 వ తేదీన హైదరాబాద్ వస్తున్నారు. ఆయన 31, ఫిబ్రవరి 1 తేదీలలో బందరులోవుండి జిల్లాకాంగ్రెసుపైన వచ్చిన ఆరోపణలను సాకల్యముగా విచారించి 3 వ తేదీకి మళ్లీ ఢిల్లీ చేరుకుంటారు.

కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘం సమర్థవంతముగా పనిచేయడములేదని ఎక్కువ ఆరోపణలు అఖిలభారత కాంగ్రెసుకు చేరినవి. అందువల్ల యుద్ధవిధి పనులు కూడా తీవ్రముగా గావడములేదని ఆరోపిస్తున్నారు. అనేక ఈ విషయాలను విచారించడానికి శ్రీ దూబే ఈనెల 21 వ తేదీ హైదరాబాద్ రావలసివుండెనేనూ కాని పారు కొన్ని కారణాంతరాలవల్ల రాలేదు. వారిస్థానే శ్రీ భార్గవ వస్తున్నారు. శ్రీ దూబే చెప్పినవాటికి రాలేదు. గనుక విచారణ అవసరమని రాష్ట్రకాంగ్రెసు అధినేతలు కొందరు తెలిపినట్లు అఖిలభారతకాంగ్రెసు తలపెట్టినవిధి విచారణ జరుగుతోంది. పని విచారణ కట్టిపెట్టుకు మారుతున్నాడనితెలిసింది.

దక్షిణబెంగాల్ లో బౌద్ధ నాగరికత

ఢాక్కా, జనవరి 28 : ప్రస్తుతం పాకిస్తాన్‌లోవున్న కోమిల్లా జిల్లాలోని పాలవన ప్రాంతంలో ఢాక్కా అర్కియాలజీశాఖవారు సాగిస్తున్న త్రవ్వకాలద్వారా క్రీ॥ శ॥ 7, 8 శతాబ్దులలో దక్షిణ బెంగాలును పాలించిన దేవ వంశపు రాజుల కాలంనాటి బౌద్ధ విహారము, చైత్యాలు బయటపడ్డాయి.

ఇక్కడ ఇంకా త్రవ్వకాలు సాగుతున్నాయి. ఈ విహారం అడుగున ఏమి వున్నదో ఈ త్రవ్వకాలలో బయటకు వస్తుందని ఈ అర్కియాలజీశాఖవారు భావిస్తున్నారు. బహుశా ఈ త్రవ్వకాలలో హిందూ దేవాలయాలు కొన్ని ఇప్పుడు ఆవిష్కృతం కావచ్చునని కుంటున్నారు.

ఢాక్కా అర్కియాలజీ డైరెక్టరు డా॥ ఎస్. ఏ. ఖాన్ ఇంతవరకు జరిగిన త్రవ్వకాల వివరాలనుగూర్చి ఇట్లా తెలియజేస్తున్నారు: ఈ ప్రాంతంలో క్రీ॥ శ॥ 7, 8 శతాబ్దాలకుముందు తర్వాతగూడా బౌద్ధరాజుల ఆదరంక్రింద బౌద్ధనాగరికత బ్రహ్మాండంగా అభివృద్ధి చెందివుంటుంది. ఇక్కడ నలందా, తక్షశిలవంటి గొప్ప విశ్వవిద్యాయంగూడా నడిచివుండాలి. ఈ త్రవ్వకాలలో ఎన్నో శిల్పాలు, నాణేములు, శాసనములు బయటపడ్డాయి. అంతేగాక 115 గదులుతోడి ఆవిహారంగూడా బయటపడింది. ఇక్కడ దొరికిన నాణేములమీద 'అంతోను, త్రిరత్నాలు' ముద్రచెక్కివున్నాయి.

బుద్ధుడు, తారాదేవి, పద్మపాణిబోధిసత్త్వుడు మొదలైనవారి విగ్రహాలుగూడా దొరికాయి.

వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం పట్టుదల

మంత్రిమండలిలో చర్చ: ఫిబ్రవరి 20-న శాసనసభలో బడ్జెట్ ప్రతిపాదన

హైదరాబాదు, జనవరి 27 : రాష్ట్రంలో వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపనకు సంబంధించిన బిల్లువిషయమై ముందు కార్యక్రమాన్ని కొనసాగించడానికి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నిశ్చయించింది.

ప్రస్తుతం ఈబిల్లు సమష్టి పరిశీలక సంఘంముందు వుంది.

కేంద్రం రాష్ట్రాన్ని ఈ విశ్వవిద్యాలయ స్థాపన వ్యవహారాన్ని వాయిదా వేయవలసిందిగా కోరివుంది. ఇందుకు అయ్యేఖర్చుకు తాను అంతగా సహాయంచేయలేనని కేంద్రం చెప్పింది.

ఈ విశ్వవిద్యాలయం నిర్మాణానికి 6 కోట్లు ఖర్చు అంచనా వేసివున్నారు.

అయితే రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని ఈ విశ్వవిద్యాలయాన్ని వాయిదావేయడం లేదని కొనసాగించడానికి అనుమతించవలసిందని విజ్ఞప్తి చేసింది. ఈ అభ్యర్థనపై కేంద్రం అభిప్రాయం ఇంకా రాలేదు. ఈలోగా ఇందుకు సంబంధించిన పనులను కొనసాగించేయడానికి రాష్ట్ర మంత్రివర్గం నిశ్చయించింది.

ఫిబ్రవరి 19 న ప్రారంభకుయ్యే శాసనసభ సమావేశంలో ఈ బిల్లు చర్చకురావచ్చు.

ఫిబ్రవరి 20 న బడ్జెట్ ప్రతిపాదన

రాష్ట్ర శాసనసభ ఫిబ్రవరి 19 న సాయంత్రం 3 గంటలకు సమావేశం కావచ్చునని అనుకుంటున్నారు. ఆదివారం అనగా ఫిబ్రవరి 20 న ఉదయం 11 గంటలకు శాసనసభలో ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి బడ్జెట్‌ను ప్రవేశపెడ్తారు. అదేరోజున ఎగువ సభలోగూడా బడ్జెట్ ప్రతిపాదించ బడుతుంది.

రాష్ట్ర మంత్రిమండలి నేడు గ్రేస్ లాండ్సులో సమావేశమై బడ్జెట్ తాలూకు నిర్ణయాలు, ఇంకా ఇతర నిర్ణయాలుచేసింది.

ఉస్మానియా విశ్వవిద్యాలయానికి రాష్ట్ర విద్యుత్‌బోర్డు ఇవ్వవున్నదని 3 కోట్ల బుణానికి రాష్ట్రప్రభుత్వం హామీ విషయంలోగూడ ఈ సమావేశంలో అనుకూలనిర్ణయం జరిగింది. ఈ మొత్తాన్ని 4½ శాతం వడ్డీతో 10 సంవత్సరాలలో తీర్చడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

హైదరాబాదు కెమికల్, ఫెర్టిలైజర్సు కంపెనీకి హైదరాబాద్ స్టేట్‌బ్యాంకు ఇచ్చే 12 లక్షల రూపాయల అప్పుకుగూడా ప్రభుత్వ హామీని చేకూర్చడానికి మంత్రి మండలి నిర్ణయించింది. నేత కో ఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్సువారికి అదే బ్యాంకు ఇస్తున్నది. 3 లక్షల అప్పుకుగూడా ప్రభుత్వ హామీని మంత్రిమండలి ఖరారు చేసింది.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఢిల్లీలో జరిగిన జాతీయ అభివృద్ధిమండలి, ప్రణాళిక సంఘం చర్చల వివరాలను ఈ సందర్భంలో మంత్రి మండలికి నివేదించారు.

పరిశ్రమలలో ఉపయోగించే సారాయంపై ఎక్సైజు సుంకాన్నిగూర్చి పరిశీలించడానికి ముగ్గురు సభ్యులతో ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది.

మద్య నిషేధం అమలు విషయంలోగూడా మంత్రి మండలి కొన్ని నిర్ణయాలు చేసింది.

బైనోమియల్ సిద్ధాంతకర్త?

ఖయ్యామా! న్యూటనా!

మాస్కో, జనవరి 27 : సర్ ఐజక్ న్యూటన్ ప్రప్రథమంగా కనుగొన్నాడని ఇంతవరకూ విశ్వసిస్తూ వచ్చిన ఒక ముఖ్యమైన గణిత సిద్ధాంతాన్ని 12 వ శతాబ్దంనాటి పర్షియన్ కవి, గణితశాస్త్రజ్ఞుడు అయిన ఓమర్ ఖయ్యామ్ కనిపెంచి ఉండవచ్చునని; సోవియట్ వార్తాపత్రిక కోమ్‌సోమోల్‌స్కాయా ప్రావ్దా నూంచింది.

సోవియట్ మధ్య ఆసియాలోని టూమ్కెంట్ పట్టణంనుంచి వచ్చిన ఒక వ్యాసాన్ని ఈ పత్రిక ప్రచురించింది, బీజగణితంలో ఓమర్‌ఖయ్యామ్ నిరూపించిన అంశాలు తెల్పే ఒక గ్రంథాన్ని మాస్కో ప్రొఫెసర్ బి. ఎ. రోసెన్‌ఫీల్డ్ రష్యన్ భాషలోకి అనువదిస్తుండగా, ఒకానొక సూత్రాన్ని తామ మలొక గ్రంథంలో నిరూపించినట్లు ఓమర్ చెప్పిన విషయాన్ని గమనించారనీ, న్యూటన్ "బైనామియల్ థియోరీ" అని ఇప్పుడు అంతా అనుకుంటున్న సూత్రం ఇదేనని ఈ వ్యాసం తెలియజేసింది.

ఓమర్‌ఖయ్యామ్ పేర్కొన్న మరో గ్రంథం ఏమిటా అని ఇప్పుడు శాస్త్రవేత్తలు పరిశోధిస్తున్నారనికూడా ఈ పత్రిక ప్రచురించింది. ఈ పర్షియన్ కవి న్యూటన్‌కు 600 సంవత్సరాలకు పూర్వం జీవించినవాడు.

ఆఫ్రికా సమష్టి విపణి ఏర్పాటు

లియొపోల్డ్‌విల్లే, జనవరి 28 : ఆఫ్రికా సమష్టి విపణిని ఏర్పరచేందుకు కాంగో, కాంగో రిపబ్లిక్కుకు పూనుకొని పనిచేయాలని కాంగో రిపబ్లిక్కు అధ్యక్షులు ఆల్‌ఫుల్‌బర్డ్ యొలో అన్నారు.

శ్రీ యొలో అధికారబాధ్యతలో 5 రోజులపాటు ఇక్కడ గడపటానికివచ్చారు.

కాంగో అధ్యక్షులు జోసెఫ్ కసవుబూ చేసిన విందులో మాట్లాడుతూ శ్రీ యొలో ఇంకా ఇట్లా అన్నారు: ఇప్పుడు 18 ఆఫ్రికా దేశాలు యూరప్‌సమష్టి విపణితో సంబంధం వుంది. ఆఫ్రికాసమష్టి విపణిని ఏర్పరచటానికి ఇదే అదను. ఈ అవకాశాన్ని మనం జారవిడవరాదు. మనరెండు దేశాలూ గడించుకొన్న సంపూర్ణ సార్వభౌమాధికారాన్ని, మన ఇష్టవచ్చినట్లు ఎవరికి వారుగానీ, సమష్టిగానీ ఉపయోగించుకోవచ్చు.

అంతకుముందు శ్రీ కసవుబూ ఇట్లా అన్నారు: ఆఫ్రికా స్వాతంత్ర్య చరిత్రలో ఒక అత్యంత ప్రధానమైన ఘట్టంలో మీరు ఇక్కడికి వచ్చేశారు. ఈ స్వాతంత్ర్యం అంతిమ లక్ష్యం ఈ ఖండానికి విమోచనం కలిగించి, అభ్యుదయం సాధించటమే. కాంగో సంక్షోభం సమసిపోతోందికనుక ఇక ఇప్పుడు మేము, మాతో ఎన్నో అనుబంధాలు కలిగివున్న ఇతర దేశాలవైపుకి దృష్టి సారిస్తున్నాము.

ఈ విందుకు కాంగోలో నమితి ప్రధాన ప్రతినిధి రాబర్ట్ గార్డినర్, ఇతరదేశాల దౌత్య ప్రతినిధులూ హాజరైనారు.

శ్రీ యొలో 1960 జూన్ తర్వాత మళ్ళీ ఈదేశం రాలేదు. ఆయన కటంగా నాయకుడు మోంబేని బంధపరుస్తూ వున్నట్లు వున్నందున రెండుదేశాల సంబంధ బాంధవ్యాలలో పొరపాట్లు ఏర్పడినాయి. ఇప్పుడు ఈ రాకవల్ల మళ్ళీ అవి అన్నీ సర్దుబాటు అయిపోతాయని అనుకొంటున్నారు.

బందిపోటు దొంగలనేభ్రాంతితో పోలీసులపై పిట్టడి

బస్తీజిల్లా గ్రామంలో సంఘటన: ఇద్దరు గ్రామస్థుల మృతి: పోలీసులకు గాయాలు

బస్తీ, జనవరి 28 : బందిపోటు దొంగలనే భ్రాంతితో పోలీసులనే గ్రామస్థులు ఎదుర్కొన్న సంఘటన ఒకటి తెలియవచ్చింది. ఈ సంఘర్షణలో గ్రామస్థులిద్దరు మరణించారు. ఇద్దరు కాన్‌స్టేబుళ్లు ఒకఉద్యోగి గాయపడ్డారు.

శుక్రవారం రాత్రి ఈజిల్లా కొటియా గ్రామంమీద బందిపోటుదొంగలు సుమారు 15 మంది దాడిజరిపి, దోచుకుపోనూరు.

ఆదాడి జరుగుతున్నట్లు తెలిసి పోలీసులు వెదుకుతూండగా పొలిమేరవద్దనే చేరిన జనం, బందిపోటు దొంగలే మళ్ళీ వస్తున్నారనే వుద్దేశంతో కర్రలూ, కత్తులూ, గొడ్డళ్ళతో వారిని ఎదుర్కొన్నారు. తాము ఫలానా అని పోలీసులు కేకలు పెట్టినా వారు వినిపించుకోలేదు. పోలీసులు ఆత్మరక్షణకు కాల్పులు జరపగా ఆ ఇద్దరు గ్రామస్థులూ చనిపోయారు. ఈ కాల్పుల గురించి దర్యాప్తు జరపాలని జిల్లా మేజస్ట్రేటు ఉత్తరువు చేశారు. పరిస్థితి ఇప్పుడు మామూలుగానేవుంది.



ఢిల్లీ రాజపథంలో మొన్న 26-న జరిగిన రిపబ్లిక్ దినోత్సవ విన్యాసాల దృశ్యం. రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ వందనస్వీకారం చేస్తున్నారు.

శోభకృతు ఉగాది సంచిక

ఆంధ్రపత్రిక శోభకృతు ఉగాదిసంచిక ఉగాది నాటికి రాగలదు. కాబట్టి తమ రచనలను పంపవలసినదిగా రచయితలను, చిత్రములను పంపవలసినదిగా చిత్రకారులను కోరుచున్నాము. వ్యవధి తక్కువగా నున్నందున సాధ్యమైనంత త్వరలో పంపవలసినదిగా ప్రార్థన.

—సంపాదకుడు.]

గింటుల పంచాంగం

శ్రీ శుభకృతు సం॥ మాఘ శు॥ చవితి 1963 సం॥ జనవరి 29 మంగళవారం మం॥ చవితి వ. 10-30; పూ. భా. వ. 10-41; వర్జ్యం సా. 7-34 ల 9-3 కు.

శు॥ పంచమి జనవరి 30 బుధవారం శు॥ పంచమి ఉ. 8-1; షష్ఠి తె. 5-37 ఉ. భా. వ. 8-54; వర్జ్యం రా. 8-3 ల 9-32 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
పిరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి
పరాయణము పరమధర్మవథముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీ శుభకృతు సం॥ మాఘ శు॥ చవితి
మంగళవారం

ప్రతిజ్ఞ

దేశంలో గల 5½ లక్షల గ్రామాలలో ప్రతి ఒక గ్రామ సభా శత్రు దురాక్రమణను నిర్మూలించి దేశ స్వాతంత్ర్య గౌరవాలను కాపాడటానికి ప్రతిజ్ఞ స్వీకరించింది; అర్థ బలాన్ని, అంగబలాన్ని, తదితరమైన సర్వ సాధనసంపత్తిని సమీకరించి జాతి యావత్తు సాగిస్తున్న మహత్తర కృషికి యథాశక్తి తోడ్పడటానికి కంకణం కట్టుకున్నది. పల్లె పల్లెనా స్వాతంత్ర్య జ్యోతిని ఉద్దీప్తంచేసి, దేశంకోసం తమ్ము తాము అంకితం చేసుకునేట్లుగా ప్రజలలో నూతన ఉత్సాహాన్ని రేకెత్తించిన దవడంచేత ఈ పడాది రిపబ్లిక్ ఉత్సవానికి భారత చరిత్రలో విశిష్టమైన స్థానం ఉన్నది.

గ్రామీణ స్వచ్ఛంద సేవా దళ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ప్రధానమంత్రి తమ సందేశంలో విజ్ఞప్తి చేసినట్లు, పల్లెలలో దృఢకాయుడైన ప్రతి యువకుడు - ఇలాంటివారు 20 కోట్లకు పైగా ఉన్నారు- ముందుకు వచ్చి ఉత్పత్తి, విద్య, రక్షణ కార్యక్రమాలలో స్వచ్ఛంద సేవకు పూనుకున్నట్లయితే, అనతికాలంలో దేశం సంపన్న మవడమే గాక, ఏశత్రువు తేరిపారచూడటానికి వీలులేనంత బలాన్ని సమకూర్చుకో గలుగుతుందనడంలో ఎలాంటి సందేహమూ లేదు.

నిజానికి ఏ భారత సేవక్ సమాజ్ లాంటి స్వచ్ఛందసంస్థల పైనో పెద్దగా ఆధారపడక, అభివృద్ధి కార్యక్రమాలు జయప్రదంగా అమలు జరపడానికి ఇదివరకే, గ్రామగ్రామానా ఇటువంటి స్వచ్ఛంద సేవాదళాలను సమీకరించి ఉంటే పంచవర్ష ప్రణాళికల పని సుకరమై ఉండేది. ఇప్పటికైనా, అవాంతర పరిస్థితిలో ఆపద్ధర్మంగా ఏర్పాటు చేసినదిగా ఎంచక ఈ గ్రామీణ సేవాదళాలను శాశ్వతం చేయడం ఎంతైనా అవసరం.

ఒక పథకాన్ని రూపొందించడం ఒకఎత్తు. దాన్ని జయప్రదంగా అమలు జరపడం మరొక ఎత్తు. ఇన్నాళ్లు స్వార్థ ప్రయోజనాలతో, స్థానిక కక్షలతో సతమతమైన పంచాయతీలకు ఈ స్వచ్ఛందసేవాదళాల నిర్వహణబాధ్యత ఒప్పగిస్తుంటంచేత, పల్లెప్రజలఉత్సాహం సవ్యమైన మార్గాలలో సమీకరించి, దేశానికి సక్రమంగా వినియోగపడేటు చూడటంలో ఎంతో జాగ్రత్త వహించాలి.

చైనాదురాక్రమణ నిర్మూలించడమన్నది ఇంతలో సాధ్యమయ్యేపనిగాదు; కనీసం ఐదు సంవత్సరాలైనా ఈ యుద్ధం సాగుతుందని ప్రధానమంత్రి అంచనా. అటువంటప్పుడు, పల్లెప్రజలలో రగుల్కొల్పిన ఉత్సాహం ఉద్వేగం క్షణికం కాకుండా చూచుకోవాలి. యుద్ధపరిస్థితి అనేది లేనప్పుడు ఇది చల్లారే ప్రమాదం ఉన్నది. ఏకపక్షనిర్ణయంగా చైనా యుద్ధ నిరమణలో వేసిన ఎత్తే ఇది. చైనావల్ల మనం పొందిన పరాజయాలను, అనుభవించిన పరాభవాలను నిరంతరంగా చెప్పకొన్నప్పుడుగాని శత్రువును నిర్మూలించి విజయాన్ని చేబట్టాలన్న పట్టుదల ప్రజలలో పెరుగదు. నిఫాలో మనకు సంభవించినది పెద్దపరాజయంకాదని, పరాభవంపొందామనటం తప్పు అని ప్రధానమంత్రి అంటున్నారు. హస్తవాన్నికప్పిపుచ్చుకోవ్రయత్నించడంవల్ల మనకు ఒరిగేదేమీ లేదు. 20 వేల చదరపుమైళ్ల భూభాగాన్ని సునాయాసంగా కోల్పోడం పరాజయంకాక మరేమనాలి. చైనా కొత్తగా దురాక్రమణచేసిన భూభాగం పూర్తిగామనక్రిందకు వస్తేగాని చర్చలులేవు అనిచెప్పి, అది (లడక్‌లో) మన క్రిందకు రాకుండానే కొలంబో రాజ్యాలు ఇచ్చిన హామీలపై సంప్రతింపులకు సిద్ధమవడం ఆత్మగౌరవానికి హానికరంగా ఉన్నదనికొందరనుకుంటే వారిని తప్పు పట్టాల్సిన పనిలేదు. "శత్రువును దెబ్బకొట్టేస్థితిలో మనమిప్పుడు లేం గనుక, చర్చల ద్వారా తేల్చుకోడానికి సాధ్యమవుతుందేమో ప్రయత్నిస్తున్నాం, అయినా మన సైనిక బలాభివృద్ధికి కొంత వ్యవధి అవసరంగదా" అంటే అది వేరు విషయం.

యుద్ధమన్నప్పుడు అపజయాలు, పరాభవాలు సహజం. మనలో పట్టుదలపెంచి, కార్యశూరులను చేయడానికి అవి ఉద్దీపకం కావాలి. వీటిని పట్టించుకోకుండా ఏమీ జరగలేదన్న ఉదాసీనభావానికి ఎడమిస్తే, జాతియావత్తు ఏకమై నిలవాలి సర్వస్వం త్యాగం చేయాలి అనే ఉద్బోధలకు విలువ ఉండదు.

మామిళ్ళపల్లి గ్రామమహిళా భక్తసమాజంవారు ఏర్పాటుచేసిన సభలో శ్రీ కాకాని వెంకటరత్నం, శ్రీ మాగంటి అంకినీడు ఉపన్యసించారు. శ్రీమతులు ద్రోణవల్లి స్వరాజ్యలక్ష్మి, కొల్లూరి విమలమ్మ కలసి రక్షణనిధికి ఒక బంగారు ఉంగరం యిచ్చారు.

ఆత్మ విశ్వాసం దేశానికి వెన్నెముక

ప్రతిఘటనోత్సాహంగల జాతిని ఎవరూ నిర్జించలేరని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జనవరి 27.

చైనా దురాక్రమణఫలితంగా ప్రజలు సమైక్యంగా ప్రదర్శించిన దృఢప్రతిఘటనోత్సాహం, భారతదేశాన్ని సాహసోపేతమైన జాతిగా నిరూపించిందని, యీ ఉత్సాహశక్తి యిదేవిధంగా నిలుపుకునే పక్షంలో భారతదేశాన్ని సాయుధమైనా, నిరాయుధమైనా ఎవరూ నిర్జింపలేరని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ స్పష్టం చేశారు.

జాతి ఎంతో భద్రంగా కాపాడుకుంటూ వచ్చిన తాటస్థ్యము, తదితర ప్రాతిపదిక విధానాలను ఏ మాత్రం పోనాడినా భారతదేశం నైతికంగా విఫలమైనట్లు భావించవలసి వుంటుందని పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీ సభలో ప్రధాని హెచ్చరించినట్లు తెలుస్తున్నది.

కొద్దిరోజుల్లో తమ తమ నియోజకవర్గాలకు పోటున్న తమపార్టీ సభ్యుల నుద్దేశించి 40 నిముషాలసేపు చేసిన ప్రసంగంలో శ్రీనెహ్రూ యింకా యీ విధంగా తెలియజేశారు.

"భారతదేశం యొక్క మూలసిద్ధాంతాలను తల్కిందులు చేసి సైనిక కూటాలతో పొత్తుపెట్టుకోవాలనే వారు తమ ఆలోచనలో ప్రధానమైన బలహీనత ఏదో ఉండటం మూలంగా అవిధంగా సూచిస్తున్నారు. అని కాకపోతే మనము చైనీయులను ఎదుర్కొనలేమనే ఒక అంతరంగికమైన భయమైనా అందుకు కారణమై ఉండాలి."

ఇంతకుమించి కొలంబో ప్రతిపాదనం పై అయన వేరే కొత్త విషయా లేవీ చెప్పలేదు.

చైనీయులు, సింహళ ప్రధానమంత్రికి యిటీవల వ్రాసినలేఖలో సూచించిన వ్యాఖ్యానాన్ని సావకాశంగా పరిశీలించటానికి తమ కింకా వీలుపడలేదని ఒక ప్రశ్నకు శ్రీనెహ్రూ సమాధానం యిచ్చినట్లు తెలుస్తున్నది.

తటిణ సమస్యలకు సంబంధించిన విషయాలపై కాకుండా భవిష్యత్తును గురించి యీనాడు కొందరికి వల్లమాలిన అనుమానాలు అభిప్రాయభేదాలు ఉన్నాయని అయన తెలిపారు. అని కొలంబో ప్రతిపాదనలను మించిన విషయా అన్నారు.

అమెరికా తదితర పాశ్చాత్యదేశాల్లోని మిత్రులనుగూడా సంతుష్టి పరచిన తటస్థ విధానాన్ని విడనాడాలని సూచించే కొన్ని ప్రతిపక్షాల సైఖరి తమకు ఆశ్చర్యంకలగిస్తున్నదని అయన చెప్పారు,

మిత్రదేశాలనుంచిఆయుధాలు స్వీకరించటం భారతదేశానికి అనమ్మత మేమీకాదని నొక్కి చెపుతూ విపత్సమయంలో భారతదేశాన్ని ఆదుకున్న దేశాలకు ప్రభుత్వం యొక్క కృతజ్ఞతను వ్యక్తంచేశారు.

అమెరికా, కామన్వెల్తుదేశాల నుంచి వైమానిక బృందం

అమెరికా, కామన్వెల్తు రాజ్యాలైన బ్రిటన్ కెనడా, ఆస్ట్రేలియాలనుంచి వైమానిక నిపుణుల బృందం ఒకటి త్వరలో రానున్నదని భారత వైమానికరక్షణ విషయాలనుగురించి వారితో ప్రభుత్వం సంప్రతింపులు జరుపుతుందని ప్రధానమంత్రి వెల్లడించారు. ప్రపంచ ఆయుధాలు అన్నిటికంటెగూడా సైనిక శక్తికి తల బగ్గరాదనే దృఢనిర్ణయము, ఆత్మ విశ్వాసము, జాతియొక్క జయాపజయాలను నిర్ణయిస్తాయనే విషయాన్ని ఎవరూ విస్మరించరాదని శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

ఆత్మావలంబనము, ఆత్మ విశ్వాసము భారతదేశానికి వెన్నెముకలాంటివిగా అభివర్ణిస్తూ యీ వెన్నెముక గనుక భగ్నమైతే దేశాన్ని ఎవరూ ఉద్ధరించలేరని ప్రధాని స్పష్టం చేశారు. "ప్రతిష్టంబన సమయంలో యీ తాటస్థ్యాన్ని విడిచిపెట్టాలని దేశం నిర్ణయించినప్పుడు, ఆత్మావలంబనను గురించి మహాత్మాగాంధీ చేసిన బోధనలలోని విశ్వాసం యీనాటికీ దానితోపాటు తుడిచిపెట్టుకొని పోతుంది.

'చైనా దండయాత్ర జాతిజాతినే కదలించి ఎంతగానో అభిలషిస్తున్న జాతియైక్యతను సిద్ధింపజేసింది. సైనికశక్తికి లొంగిపోనే ఒక నిశ్చితభావాన్నిగూడా అది కలిగించింది. ఏమైనప్పటికీ మన మా భావాన్ని కాపాడుకోవాలి." అని శ్రీ నెహ్రూ నొక్కి చెప్పారు.

రక్షణనిధికి రు. 3½ కోట్లు

నెలాఖరుకు సాధ్యమని మంత్రి అప్పారావు వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 28 : ఈనెలాఖరు నాటికి రక్షణనిధికి మేముకన్న రు 3½ కోట్ల లక్ష్యాన్ని ఆంధ్రప్రదేశ్ చేరుకోగలదని విద్య ఇనుట ఎక్సయిజు, మద్యనిషేధ శాఖామంత్రి, శ్రీ ఎం. ఆర్. అప్పారావు తెల్పారు.

వారు ప్రభుత్వ మద్యం తయారీ సమూహ్యవార్షిక సమావేశంలో మాట్లాడుతూ ఈ మొత్తమంతా ఎక్కువగా పేదలు, మధ్యతరగతివారు ఇచ్చిన విరాళాలే కాని గొప్పవారిచ్చినవి కావని తెల్పారు.

జాతీయ ఆత్యవసరపరిస్థితిదృష్ట్యా ఆహార వనులలో ఎక్కువ శ్రద్ధను వహించి ఉత్పత్తిని పెంచాలని వారు ఫ్యాక్టరీ కార్మికులకు, రైతులకు విజ్ఞప్తిచేశారు.

దేవాదాయాల డైరెక్టర్ త్రయంబక్‌లాల్ మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 27 : ఆంధ్రప్రదేశ్ దేవాదాయాల డైరెక్టర్ రాజాత్రయంబక్‌లాల్ స్వల్పకాల అస్వస్థతానంతరం శుక్రవారం సాయంత్రం అసఫ్‌నగర్‌లోని తమ నివాసగృహంలో పరమపదించారు. వారివయస్సు 49 సంవత్సరాలు. వారికి తల్లి, భార్య, ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు వున్నారు. వారి అంత్యక్రియలు పురానాపల్ దహనవాటికలో జరుపబడ్డాయి.

కోలారు గనుల్లో బంగారం ఉత్పత్తి ఖర్చుల తగ్గింపు

మొరార్జీ సలహా: బంగారం ధర పూర్తిగా పడిపోయేవరకు ప్రభుత్వం విశ్రమించదు

(స్వకీయ విలేఖరి)

బెంగళూరు, జనవరి 28 : కోలారు గనులలో బంగారు ఉత్పత్తిని పెంచి, అన్ని విధాలా పొదుపును పాటించడంత్వారా, బంగారు ఉత్పత్తి ఖర్చును తగ్గించడమే గనుల యజమాన్యము చేయవలసిన సత్వర కార్యమని కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నిన్న చెప్పారు.

దేశంలో బంగారం ధర చాలా పడిపోయేట్లు చూడటానికి అన్నివిధాల చర్యలు తీసుకోబోతున్నానని, యిది సాధించేవరకు విశ్రమించేదిలేదని శ్రీ మొరార్జీ ప్రకటించారు.

మైసూరు ప్రభుత్వంకుండి కోలారు బంగారు గనులను కేంద్రప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తరువాత, నూతనంగా నియమించబడిన గనుల యాజమాన్యమండలి ప్రథమ సమావేశానికి అధ్యక్షతవహించిన సందర్భంగా నూట్లాడుతూ శ్రీ దేశాయ్ యింకా యిలా చెప్పారు :

"ఖర్చు బంగారాన్ని ఉత్పత్తి చేయడానికయ్యే ఖర్చు 167. ఇది అంతర్జాతీయపు ఖర్చు. కోలారు గనులలో బంగారు ఉత్పత్తి ఖర్చు పౌన్లకు రు 367. ఉత్పత్తి ఖర్చు యిలా విపరీతంగా పెరిగిపోయినందున తీవ్ర పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని పరిశీలించాలి.

మేలిరకం, అనగా ఎక్కువ బంగారంవుండే ఖనిజంకోసం తీవ్రంగా అన్వేషణలు జరుపడం అర్థరహితం. అయితే దేశంలో బంగారం ధర పడిపోయేట్లు చూడాలనే విషయాన్ని మనసులో పెట్టుకొని యీ అన్వేషణలకు ఖర్చు చేయారి. పన్ను చెల్లింపుదారుల డబ్బు, ఉత్పత్తి కార్యక్రమాలకు ఖర్చుచేయబడేందుకు వీలుగా, వాణిజ్య ప్రాతిపదికపై బంగారు ఉత్పత్తి సమస్యను ఎదుర్కోవాలి.

మైసూరు గనిలోని బంగారు ఖనిజము 5, 6 ఔన్సుకు మించి రాదని భావించబడినది. గనుక ఆ గనిలో యింకా యేమైనా ఖనిజం కొత్తగా లభ్యమవుతుందేమో, శాస్త్రీయంగా తెలిసిన సమాచారాన్నిబట్టి మాత్రమే అన్వేషణలు జరిపించాలి. ఆరునెలల లోపలే యీ అన్వేషణల ఫలితాలు తెలియజేయబడాలి."

శ్రీ దేశాయ్, గనుల యాజమాన్యమండలి అధ్యక్షుడు కూడా. శ్రీ దేశాయ్ ఇక్కడికి వచ్చిన వెంటనే, కోలారు బంగారుగనుల ప్రాంతానికి కారులో వెళ్లారు.

ఆరబ్ రిపబ్లిక్ దూత బహిష్కారం

ఇరాక్ ప్రభుత్వ చర్య

కైరో, జనవరి 26 : ఆరబ్ రిపబ్లిక్ దౌత్యప్రతినిధి మహ్మద్ యూనస్‌ఫ్‌కు ఇరాక్ అధికార్లు మూడురోజులపాటు జైలులోఉంచి తరువాత దేశంనుండి వెళ్లగొట్టినట్లు ఇరాక్ రాజధాని కైరో రేడియో ప్రకటించింది.

చైనా దురాక్రమణ పూర్తిగా తొలగేదాకా రక్షణ కృషి

—మద్రాస్ గవర్నర్ ఉద్బోధ

మద్రాస్, జనవరి 28 : "చైనా వారి దురాక్రమణవల్ల దేశము కనబరచిన ఐకమత్యం వారి (చైనా) అంచనాలన్నింటినీ పూర్తిగా తబ్బిలు అయినట్లు అంతర్జాతీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. తమంత తాముగా యుద్ధమును విరమించుకొని సైన్యాన్ని ఉపసంహరించుకుంటున్నా దురాక్రమణ పూర్తిగా తొలిగేవరకు, రక్షణకృషి జోరును తగ్గించకూడదని, అప్రమత్తులుగావుండి సరిహద్దులకు ప్రమాదము రాకుండా రక్షణశక్తిని పెంపొందించుకోవాలి" అని మద్రాస్ గవర్నరు శ్రీ బిష్ణురామ్ మేధీ శాసనసభ పరిషత్ సమిష్టి సమావేశములో చెప్పారు.

గవర్నరుకు సభాపతి శ్రీ చెల్లపాండ్యన్, పరిషత్ అధ్యక్షులు డా॥ పి. వి. చరియన్ స్వాగతముచెప్పి ఊరేగింపుగా వేదికవద్దకు తీసుకొనివచ్చారు. ఈ సంవత్సరము సమిష్టి సమావేశమునకు హాజరైన ప్రదేశ ముప్పేటకజిల్లాల సభ్యులు కూడా గవర్నరు సందేశమును విన్నారు సభ ప్రేక్షకుల గ్యాలరీలు నిండుగా వున్నారు.

ఏ రచనాత్మక కార్యక్రమంలోను వెనుకంలేని ఈ రాష్ట్రము విపత్కర సమయంలో కూడా హుందాగా వ్యవహరించిందనీ జాతీయ రక్షణనిధి రు 2 కోట్లు దాటిందనీ అన్నారు. దీనికంటే, దేశం పిలుపునిచ్చి కృతజ్ఞతతో సమైక్యతతో ముందుకు రావడమే ముఖ్యమైనదనీ అన్నారు.

అత్యవసర పరిస్థితిలో ప్రభుత్వము తీసుకున్న ప్రధానమైన చర్యలను వివరించారు. రాష్ట్రంలో పోలీసులకు మద్దతుగావుండే హోంగార్డుల దళమును ఏర్పాటు చేయనున్నట్టు 35 గురు ఉద్యోగులు, 7 వేల విద్యార్థి సైనికులలో అదనముగా 35 యన్. సి.సి. దళాల నిర్మాణమును మంజూరుచేసినట్లు గవర్నరు తెలియజేశారు. పౌరరక్షణ చర్యలు తీసుకొనవలసిన అవసరము కలుగకపోయినా ప్రజలు ప్రజాసంస్థల పాత్రకారములో ప్రథమ చికిత్స, హోంనర్సింగ్‌లలో శిక్షణకు ప్రభుత్వముచారు ఏర్పాట్లు చేసివున్నారని మద్రాసు నగరములో 2 వేలమంది ప్రభుత్వ ఉద్యోగులు శిక్షణపొందారని చెప్పారు. ప్రదేశ వర్గం, పెరిఫెరీ ఆపరేటర్లు, సహాయనర్సులు పనివారలకు స్వల్పకాలశిక్షణ తరగతులు మంజూరైనట్లు తెలియజేశారు. సిరిపిడ్డు రాష్ట్రములో పని చేయుటకు సిద్ధముగావున్న డాక్టర్లు, ఇంజినీర్ల పేర్లను భారత ప్రభుత్వానికి పంపినట్లు చెప్పారు.

30 నిమిషాలపాటు చదివిన ప్రసంగములో గవర్నరు వివిధ విషయాలను ప్రస్తావించి ఇలా చెప్పారు : "జీవితావసర వస్తువుల ధరలు, సరఫరాస్థితి గమనిస్తూ నగరములో పెట్రోల్ విక్రయానికిగాను చౌకధర దుకాణాలను ఏర్పాటుచేశారు. నగరములో కూరల ధరను అదుపులో వుంచడానికి స్వయంనియంత్రణ పథకము ఒకటి రూపొందించబడింది. కూరగాయల వుత్పత్తి అధికమయ్యే పథకములు మంజూరు అయ్యాయి. మద్రాస్ చక్కెర వ్యాపారస్తుల లైసెన్సింగ్ వుత్తర్వు జారీ యింది.

ఇతర రంగాలలోవలెనే అత్యవసర పరిస్థితి ఫలితము రవాణామీద పడింది. అందువలన ప్రభుత్వము కొత్తమార్గాలు ప్రారంభించడము, పాతమార్గాలలో ఆదనముగా బస్సులను నడిపే విషయాన్ని పునర్విమర్శ చేస్తున్నది.

భారతప్రభుత్వము వారి కోరిక మేరకు పంచి రెండు పటాలాలు (12 పెనీలు) మలబార్ స్పెషల్ పోలీసును వారి ఆధీనములో వుంచారు. వానిస్థానే రాష్ట్రంలో రెండు సాయుధ పోలీసుదళాలను ఏర్పాటు చేస్తున్నారు.

సంచాయతీ యూనియన్‌లు, పంచాయతీల అత్యవసరపరిస్థితివలన ఏర్పడిన నూతన భారతలను సమర్థవంతముగా నిర్వహించగలిగినందుకు సంతోషగావుంది. ప్రతి పంచాయతీలో గ్రామీణ స్వచ్ఛందసేవకదళము ఏర్పాటు చేయాలని వుత్తర్వు అయింది. ఈ దళాలు గూడు విభాగాలుగావుండి వుత్పత్తి, పారిజనీనవిద్య, గ్రామరక్షణ కార్యక్రమాలను చూస్తూవుంటాయి. దీనికి తోడుగా కార్మికభ్యాంకు ఏర్పాటు కూడా వుంది: ప్రతి గ్రామ పంచాయతీ వుత్పత్తి, కార్యక్రమాన్ని నిర్వహించి స్వచ్ఛంద సేవక దళానికి అందజేస్తారు ఈ కార్యక్రమాన్ని అమలు జరుపవలసిన బాధ్యత గ్రామీణ స్వచ్ఛంద సేవాదళమువారికి జిల్లా అభివృద్ధి మండలులు, పంచాయతీ యూనియన్ కమిషనర్లు, పంచాయతీలు సమాచేశమై ఈ పథకము అమలుకు సంబంధించిన నివరాలను చర్చిస్తారు.

తృతీయ ప్రణాళిక అమలు

తృతీయ ప్రణాళిక అమలు తృప్తికరముగా వుంది. మొత్తము రు291 కోట్లలో1961-62 లో రు 48 కోట్లు ఖర్చుచేయదలచగా రు 50కోట్లు కుమించి ఖర్చుఅయింది. 1962-63లో రు57 కోట్లు ఏర్పాటుచేశారు. అత్యవసరపరిస్థితిదృష్ట్యా కార్యక్రమాల ప్రాధాన్యక్రమం మార్చవలసివుంది. కార్యక్రమాలపై పెట్టుబడితగ్గే ప్రశ్నలేదు. పైగా ఈ కార్యక్రమాలను త్వరితము చేయవలసి వుంటుంది 1963-64 ప్రణాళిక బడ్జెటులో మీకు సమర్పించినప్పుడు ఈ మార్పులు వెల్లడికాగలవు.

జనవరి 1 నుండి ప్రభుత్వ ఉద్యోగులు చెల్లించే ప్రావిడెంట్‌ఫండ్‌ను హెచ్చిస్తూ ప్రభుత్వము వుత్తర్వుచేసింది. అనుకున్న ప్రకారము తృతీయ ప్రణాళికలో అదనముగా 17 లక్షల టన్నుల ఆహారోత్పత్తి సాధించుటకు సాంద్రకృషి జరుగుతోంది ఈ సంవత్సరము 4.85 లక్షల టన్నులు అధికముగా పండించాలని నిర్ణయమైంది. ఈ సంవత్సరము వంటలు బాగా వున్నాయి. కేంద్ర ప్రభుత్వము కాతాన రైసు మిల్లర్లనుండి బహిరంగా లక్షటన్నుల బియ్యం సేకరించదలచారు. పట్టణ ప్రాంతాలలో కూరలను ఎక్కువగా పండించుటకు మూడు సంవత్సరాలమీద రు. 13.7 లక్షల ఖర్చు అయ్యే పథకము మంజూరు అయింది మద్రాస్ నగరానికి పాలు సరఫరాచేసే నిమిత్తము గ్రామీణ సహకార పాల సరఫరా సంఘాలద్వారా సేకరణను ఎక్కువ చేయటయేగాక ఈరోడ్‌లో సమగ్ర పాడి కేంద్రము స్థాపనకు రు. 33 లక్షలు మంజూరు చేశారు.

పరీక్షా పత్రాలలో కొత్తరకం ప్రశ్నలు

సెకండరీ విద్య కేంద్ర మండలి నిర్ణయం

న్యూఢిల్లీ, జనవరి 27. 1964 మరియు తదుపరి నిర్వహించే పరీక్ష లన్నిటిలోనూ విద్యార్థులు పరీక్షాపత్రాన్నిబట్టి చూచే కొత్తరకం ప్రశ్నలను ప్రవేశపెట్టాలని సెకండరీ విద్యాకేంద్ర మండలి ఇటీవల నిర్వహించిన సమావేశం అయినప్పుడు నిశ్చయించింది.

ప్రతి ప్రశ్నాపత్రంలోనూ ఇలాంటి ప్రశ్న కనీసం ఒకటి ఉంటుంది. మొత్తానికి 10-15 మార్కులు ఈ ప్రశ్నలకు ప్రత్యేకిస్తారు.

అఖిలభారత స్థాయిలో తాము నిర్వహించే హయ్యర్ సెకండరీ పరీక్షకు లైన్ఫలితాలు మార్కులన్నవి నిర్ణయించేయ్యాలనికూడా మండలి తీర్మానించింది. సమాధాన పత్రాలను స్థానిక పరీక్షాధికారులకేకాక, ఇతర ప్రాంతాలలో పరీక్షాధికారులకుకూడా పంపే పద్ధతులను అవలంబించాలని నిశ్చయించింది.

మండలి తాలూకు పరీక్షాసంఘం చేసిన సిఫారుసులను అనుసరించి విషయ పరిజ్ఞానాన్ని పట్టిచూచే కొత్తరకం ప్రశ్నలు ప్రవేశపెట్టాలన్న నిర్ణయం జరిగింది. ప్రస్తుత పరీక్షా విధానంబట్టి పాఠ్య పద్ధతికి ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తోందనీ, పాఠ్య ప్రణాళికలోని కొన్ని అంశాలమీదనే ప్రశ్నలు వేయటం జరుగుతోందనీ ఈ సంఘం భావించింది.

మెడ్‌చల్‌లో రిపబ్లిక్ దినోత్సవాలు

గ్రామీణ స్వచ్ఛందసేన, శ్రామికబ్యాంకుల ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28 : ఇటుకి 12 మైళ్ల దూరంలోవున్న మెడ్‌చల్‌లో రిపబ్లిక్ దినోత్సవంనాడు ఒక బహిరంగసమావేశంలో పురపాలకసంఘాధ్యక్షుడు శ్రీ ఎల్. జగదీశ్ కుర్యయ్య గ్రామీణ స్వచ్ఛందసేన, శ్రామికబ్యాంకులకు ప్రారంభోత్సవం జరిపారు. అంతకుముందు జాతీయపతాకావిష్కరణ కావింపబడింది.

ప్రభుత్వ బేసిక్ ట్రైనింగ్ పాఠశాలవద్ద ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. వి. రామకృష్ణరావు జాతీయపతాకాన్ని ఎగురవేశారు. అఖిలభారత బేసిక్‌విద్యా సప్తాహానికి ప్రారంభోత్సవం జరిపారు. హైదరాబాదు స్త్రీల పాలిటెక్నిక్ విద్యార్థినులు, సిబ్బంది, ప్రిన్సిపాల్, శ్రీ పి. దూర్‌కర్ ఈ పాఠశాలలో జరిగిన రిపబ్లిక్ దినోత్సవంలో పాల్గొన్నారు. బ్యాడ్జి, తపాలాబిళ్ల గాంధీవిగ్రహం, విక్రయ సంఘం, హైస్కూలు, బాలికల మాధ్యమిక పాఠశాల, పోలీస్ స్టేషన్, అపోలా థియేటర్, రేడియో స్టేషన్ తదితరచోట పతాకావిష్కరణ కావింపబడింది.

రెండు సాయుధ పోలీసుదళాలను ఏర్పాటు చేస్తున్నారు.

సంచాయతీ యూనియన్‌లు, పంచాయతీల అత్యవసరపరిస్థితివలన ఏర్పడిన నూతన భారతలను సమర్థవంతముగా నిర్వహించగలిగినందుకు సంతోషగావుంది. ప్రతి పంచాయతీలో గ్రామీణ స్వచ్ఛందసేవకదళము ఏర్పాటు చేయాలని వుత్తర్వు అయింది. ఈ దళాలు గూడు విభాగాలుగావుండి వుత్పత్తి, పారిజనీనవిద్య, గ్రామరక్షణ కార్యక్రమాలను చూస్తూవుంటాయి. దీనికి తోడుగా కార్మికభ్యాంకు ఏర్పాటు కూడా వుంది: ప్రతి గ్రామ పంచాయతీ వుత్పత్తి, కార్యక్రమాన్ని నిర్వహించి స్వచ్ఛంద సేవక దళానికి అందజేస్తారు ఈ కార్యక్రమాన్ని అమలు జరుపవలసిన బాధ్యత గ్రామీణ స్వచ్ఛంద సేవాదళమువారికి జిల్లా అభివృద్ధి మండలులు, పంచాయతీ యూనియన్ కమిషనర్లు, పంచాయతీలు సమాచేశమై ఈ పథకము అమలుకు సంబంధించిన నివరాలను చర్చిస్తారు.

చక్కెర పరిశ్రమ సమస్యల పరిశీలన

కేంద్రానికి బీహార్ ముఖ్యమంత్రి విజ్ఞప్తి

పాట్నా, జనవరి 27 : దేశంలో చక్కెర పరిశ్రమను బాటున్న సమస్యలను పరిశీలించి దీనికి మరిన్ని రాయితీలు మంజూరు చేయవలసిందిగా ఆ పరిశ్రమ తరఫున కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. (పత్యేకించి రాష్ట్రంలో చెరుకు బాగా పండుతుంటే ఆ పరిశ్రమ ప్రదేశం చేయుచున్నదనీ తత్ఫలితంగా మేము నష్టపోతామనీ చెప్పారు.

చక్కెర ఉత్పత్తి మొదటి 10 సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాలు రాష్ట్రంలో చెరుకు రైతులకు నష్టాన్ని తగిలించాయనీ, అందువల్ల రాష్ట్రంలోని రైతులు ఈసారి చెరుకు పండించలేదనీ ఆయన తెల్పారు.

మలయా సాంస్కృతిక ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, జనవరి 27 : నాలుగు వారాల పాటు భారతదేశంలో పర్యటించడానికి వచ్చిన మలయా, సింగపూర్ సాంస్కృతిక ప్రతినిధి వర్గంవారు నేడు ఉక్కడ ఉపరాష్ట్రపతి జాకీర్ హుసేన్‌ను కలుసుకున్నారు.

భారత-చైనా సరిహద్దుతగాదాలో భారతదేశాన్ని నిర్విబంధంగా సమర్థించినందుకు ఉపరాష్ట్రపతి మలయా ప్రభుత్వానికి కృతజ్ఞత తెల్పారు.

ప్రతినిధివర్గంసభ్యులు అంతకుముందు నగరంలోవున్న చరిత్రాత్మక స్మారకాలను, సాంస్కృతిక ప్రాధాన్యంకల స్మారకాలను చూచివచ్చారు.

మార్కెట్‌ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, జనవరి 28

కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్ గంజ్ హైదరాబాదు.

1. సన్నబియ్యం	60 75
2. దొడ్డుబియ్యం	46/47
3. అక్కుల్టుబియ్యం	46/49
4. సంబరు 19 బియ్యం	50.00
5. గొటాబియ్యం	
6. సం. 24 బియ్యం	64/65
7. ఎస్. కె. కే.బియ్యం	62/63
8. కుసుమ బియ్యం	49 58
9. కె. 12 బియ్యం	62/63
10. ఢిల్లీ భోగాలు బియ్యం	50/58
11. తెల్ల జొన్నలు	55/58
12. వాస్తి జొన్నలు	32/36
13. పచ్చ జొన్నలు	36.35/37.50
14. పసుపు	165/170
15. కందులు	46.50/50
16. ఎర్ర కందులు	43.75/44.80
17. పెసలు	44/45
18. మినుములు	60/63.50
19 లంకలు	
0. శనగలు	45/50
1. ఉలవలు	27.12
22. తెల్లనువ్వు	47.37 49.60
23. మిరప	200/230
24. చింతపండు	59/94
25. ఉల్లిగడ్డ	33/39
26. గోధుమలు	60/72
27. ఎర్ర గోధుమలు	
28. ఒక్క గోధుమలు	
29. కుసుమలు	64/67
30. నువ్వులు	95/110
31. ఇలాతి పలుకు చిన్నవి	63/69
32. ఇలాతి పప్పు పెద్దది	85/86
33. ఆముదాలు	60/00
34. పత్తి గింజలు	34.50/35,50
35. నూనె	16.00
36. పెద్ద కందిపప్పు	65/68
37. చిన్న కందిపప్పు	59/62
38. పెసరపప్పు	85/89
39. శనగ పప్ప

నొప్పుల్లేని కాన్పుకు మానసికచికిత్సా పద్ధతులు

సోవియట్ డాక్టర్ల జయప్రదమైన కృషి

ఆ యువతి ఆందోళన పడుతోంది. పిల్లలు పుట్టినప్పుడు వాళ్ళకి ఎంతో బాధగా వుంది. కాని ప్రసవమంటే నాకు భయంగా వుంది. ఎందువల్లనంటే, మా పెద్దలు పుట్టినప్పుడు మా అమ్మ ఎంతో బాధననుభవించింది" అంది ఆ యువతి.

ఆమె మాటలు డాక్టరుకు ఏమీ ఆశ్చర్యం కలిగించలేదు. కాన్పు భయం తరతరాలనుండి వస్తూనే వుంది.

ప్రకృతిసిద్ధమైన ఈ ప్రసూతిపద్ధతి కులుపుకావడానికి సోవియట్ వైద్యులు పట్టుదలతో పని చేస్తున్నారు. కాన్పు సమయంలో నొప్పులు తగ్గడానికి సోవియట్ యూనియన్‌లో 1936 నుండి మందులు విరివిగా వాడబడుతున్నాయి. కాని ఈ పద్ధతివలన తల్లీ, పిల్లలిద్దరికీ ఎప్పుడూ హాని లేకుండాలేదు. ఆ తరువాత 11 సంవత్సరాలకితం, మానసిక వైద్య ప్రవీణుడు ఐ. జి. వెల్వోస్కీ ప్రొఫెసర్. ప్లానిర్‌తో కలిసి, మానసిక పద్ధతులపై ప్రసవానికి ఒక పద్ధతి రూపొందించారు. ఈ పద్ధతితో, కాన్పు ప్రమాదకరం కాకుండాపోయింది; నొప్పులూ లేకుండా పోయాయి.

కాన్పుగురించి ఆందోళన అనవసరమని ఆ యువతికి డాక్టరు చెప్పడం ప్రారంభించింది.

"నేను నిన్ను కాన్పుల వార్డులోకి గాని, లేబరు వార్డులోకి గాని తీసుకు వెళ్ళజాలను. కాని, నేను నిన్నక్కడకు తీసుకు వెళ్ళగల్గితే, అక్కడ ఎటువంటి కొత్తపుల బాధలూ, మూలుగులూ నీకు వినిపించవు. స్త్రీలు ప్రశాంతంగానూ, [illegible] మానసిక చికిత్సను పొందుతారు. విషయం వచ్చినపుడు తరగతులకు హాజరయినవలసిందని నీకూ చెబుతాను" అన్నది డాక్టరు.

చెప్పగా, పెరుగుతుండే పెదరాదిలో తరగతులు నడుపబడ్డాయి. గర్భిణీ స్త్రీలు చేసే వ్యాయామ పద్ధతులనుగూడా పోస్టర్లు గోడలకు తగిలించబడ్డాయి. కీవ్ నెంబరు 1 మాతృత్వ ప్రసూతి కేంద్రంలో మానసిక, రోగనివారణ పద్ధతి గది ఇది.

డాక్టరు నినా బోరిస్కినా ఈ తరగతి నడుపుతుంది. తమ కదిలికలకు అనరోధం లేనిరీతిలో, బాగా వదులుగావున్న దుస్తులను స్త్రీలు ధరిస్తారు. ఆమె చెప్పే పాఠాన్ని వినందూ శ్రద్ధాసక్తులతో వింటారు. విద్య ఏ విధంగా పుడుతుందో, స్త్రీ అవయవాలను వర్ణిస్తూ, గర్భకాలంలో శరీరంలో వచ్చే మార్పులను వివరంగానూ ఆ డాక్టరు చెబుతుంది. గర్భంలో పిండం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో వివరంగా ఆమె చెబుతుంది. శరీరం కాన్పుక్రమానికి ఎంతఅద్భుతంగా సరిపడుతుందో ఆ స్త్రీలు తెలుసుకుంటారు. కాని పొత్తికడుపు ముడుచుకున్నపుడు, నరాల కోసలు ఊడేసపడతాయి; ఈ ఉద్రేకం మెదడుకు అందచేయబడుతుంది దానిని మెదడు బాధగా గోచరింపచేస్తుంది.

శరీరం ఈ బాధను అనుభవించకుండా ఉండడం కాని, లేదా బాధ తగ్గడం ఎలా అన్న ప్రశ్నను ఆమె వివరించింది.

శరీరానికి బాధ లేకుండా చేయాలంటే, గర్భవతి మానసిక స్థితిని మార్చుచేయాలి.

ప్రొఫెసర్ ఐ.పి. పావ్లోవ్ ప్రఖ్యాత రష్యను శాస్త్రజ్ఞుడు. మానవుని ఉన్నతివాడి కార్యకలాపాలకు మూలం నాడీ నిర్మాణ పద్ధతులని ఆయన కనుగొన్నారు. సహజ ప్రతిచర్యలుగా చేయగల నబజేస్వభావస్థితి ప్రతిచలనాలకు తోడు, కృత్రిమ ప్రతిచర్యల (కండిషన్డ్‌రిఫ్లెక్సులు) కూడా ఉన్నాయనీ, వాటిని ప్రతిరోజూ పొందవచ్చునని, సుఖంగా వాటిని తొలగించవచ్చునని ఆయన నిరూపణ చేశారు. ఒకవ్యక్తి మానసిక స్థితిని, ఒకే ఉద్రేకం, విభిన్నమయిన ఫలితాలనిచ్చే ఇంద్రియ జ్ఞానాలను కల్గించవచ్చు.

గజ్జుపు కాబడిన ఈ విధానాన్ని ఆధారం చేసుకొని, సోవియట్ వైద్యులు ప్రసూతి కేంద్రానికి వచ్చివ్యక్తమ స్త్రీ మానసికస్థితి తెలుసుకోవడం బాల అవసరమన్న విషయానికి వచ్చారు. ఆమె ప్రసూతి కేంద్రానికి వచ్చినప్పుడు, భయంతో పుట్టినా, లేక నిరుత్సాహంతో పుట్టినా, లేక ఎంతో బాగా నే కలుగుతుందనే ధీమాతోనూ, ప్రశాంతతితోనూ వుందా అన్న విషయం వైద్యులు తెలుసుకోవాలి. వాస్తవంగా గర్భిణీ స్త్రీ మానసికస్థితి చాల ముఖ్యమైన విషయం.

ఫలవంతమైన ఉత్తేజాన్ని కల్గించేవాటిల్లో మాటలాడటం ఒకటని, బాగానిర్ధారణ అయిన విషయం. ఆమాటల శబ్దాన్ని సంకేతాన్ని నాడీకోశలద్వారా చెవి విని, మెదడు పనిచేయిస్తుంది. అప్పుడది సరైన ప్రతిచలనాన్ని కల్గిస్తుంది. యీ మెదడు చేసే పనిని ఇది మానవునికివున్న నిర్దిష్టమైన కార్యకలాపం. దానికే "రెండవ సంకేతాలను తెల్పేపద్ధతి"అని పావ్లోవ్ పేరు పెట్టాడు. ఈ మానసిక చికిత్సాపద్ధతి కర్తవ్యం ఏమంటే, ఈ రెండవ సంకేతాలను తెల్పేపద్ధతిద్వారా ప్రభావాన్ని కలుగచేయడానికి మాటలను ఉపయోగిం

రచన:
ఎ. వాకురోవా.

చడం, అనవసర భయాందోళనలను స్త్రీలకు పోగొట్టడానికి వారికి విషయాలను వివరించడమూ, ప్రతిన్యవంతులను చేయడమూను- నాడీమండలాన్నీ, దాని ఉన్నతస్థితికి చెందిన మెదడు భాగాన్నీ సమతూకంలో వుండేటట్లు చూడడమూ, దానికి బలం నేకూర్చడమూ అవగాలి. ఇలా జరిగితే, నొప్పులను సూచించే సంకేతాలవలన మెదడు ప్రశాంతతను కోల్పోదు. గర్భిణీ స్త్రీ తాను నేర్చుకున్న దానినంతటినీ ఆచరణలో పెట్టడంకూడ, ఈ క్రమానికి తోడ్పడుతుంది.

తల్లి కాబోయే మహిళకు ఏం బోధించాలి? నరాలు బిగుసుకుపోకుండ, శరీరానికి ఎక్కువ ప్రాణవాయువు కావలసి [illegible] ఊపిరి పీల్చాలనీ చేస్తుకుంటుంది. పొత్తికడుపుకూ, ఏ పుడూ మృదువుగా తోమితే, అయిష్టమైన అనుభూతులు ప్రభావం లేకుండా వుంటుంది; నొప్పి కల్గుతున్నదనే ప్రభావంభావంనుండి దృష్టి మరలించబడుతుంది.

డాక్టరు బోరిస్కినా ప్రసూతిలో చాల క్లిష్టమైన దశను చెప్పడం విన్నాను. ఈ దశలో ఒక పొత్తికడుపేకాక, మొత్తం పొట్టఅంతాకూడా బిగపడుతుంది. శిశువు బయటకురావడం ప్రసవ్య (రిఫ్లెక్స్) అయినా, దానిని అదుపులో పెట్టవచ్చు.

డాక్టరు రిహార్సలును చూపించారు. స్త్రీ మందంమీద పడుకున్నది. గాఢంగా ఊపిరిపీల్చినతరువాత, పొత్తికడుపుకు బిగి వేయడానికి అవసరమైన పద్ధతులన్నీ అనుసరించాను.

డాక్టరు వివరించడం జరిగిన తర్వాత, పాఠాలయిపోయాయి అనగానే స్త్రీలు కళాభవన వెళ్ళిపోకుండా, డాక్టరుతో మాట్లాడుతూ కూర్చున్నారు. వారు, తమ దైనందిన జీవితాన్ని గురించి, ఏమాత్రం దాచుకోకుండా చెప్పేవారు. వారు చెప్పినదాన్ని బట్టి డాక్టరు యందు వాళ్ళకెంతో విశ్వాసంవుందని తేలింది. ఇది చాలా ముఖ్యమైనవిషయం. ఆ స్త్రీలు, తమ విషయం అంతా సజావుగా సాగిపోతుందనీ, శిశువు పుట్టుక సౌభాగ్యాన్ని ఆనందాన్ని తెస్తుందనే విశ్వాసంతోనూ, ప్రశాంతతతోనూ యింట్లకు తిరిగి వెళ్ళిపోతారు.

మెడికల్ సైన్సెస్ కాండిడేటూ, భారోవ్ మాతా శిశుసంరక్షణ కేంద్రాలయం డైరెక్టరూ అయిన డాక్టరు ఆలెజాండ్రా కోర్నిలోవా నన్ను లేబరు వార్డులోకి తీసుకు వెళ్ళింది. అక్కడ, తల్లులు కాబోయే మహిళలందరూ ఎంతో తీవ్రంగా లేని దృష్టిని లగ్నం చేసి" అని చెప్పుకున్నారు". ఒకామె తన పొట్టను నెమ్మదిగా రుద్దుకుంటూ, గాఢంగా గాలిపీల్చింది. మరొకామె కుర్చీమీద కూర్చుని తన నడుము చుట్టూ తన చేయిని మడుచుకుంటోంది ఆ పద్ధతులన్నీ డాక్టరు బోరిస్కినా బోధించినవే మళ్ళీ డాక్టరు మళ్ళీ యువతిని పరీక్షిస్తున్నారు.

"ప్రతీదీ ఉండవలసిన రీతిలోనే వుంది. మిమ్మల్ని త్వరలోనే కాన్పు గదికి తీసుకు వెళ్తున్నాం." అని చెప్పింది డాక్టరు.

మేము కాన్పు గదికి వెళ్ళాం కాన్పుకు శిశువుకనుక్కు ఒక మహిళ పడ్డకు వెళ్ళి డాక్టరు యిలా అనుకుంటోంది: "బాగా ఊపిరి పీల్చు...ఊపిరి వదులు"

కొద్దిక్షణాల్లో మాకు శిశువు ఏడ్పు వినిపించింది. తల్లి ముఖం తేలుకుంది.

"మగ పిల్లకు. అభినందనలు" అంది డాక్టరు బోరిస్కినా.

కొంతసేపైన తర్వాత ఎలావుందని అప్పుడే ప్రసవమయిన ఆమె నడిగాను.

"చాలబాగుంది. ఏమాత్రం బాధే లేదు" అందావిడ.

కొద్దిక్షణాలు విశ్రాంతి తర్వాత, డాక్టరు కోర్నిలోవా, తన సోదరీయా అయిన డాక్టరు వెళ్ళింది. బహుశా డాక్టర్లు, ఆమె నక్కడకువచ్చి, ఈ మానసిక చికిత్సా పద్ధతులను చెప్పమని కోరారు. ఆమె అక్కడవుండగా, డాక్టర్లు, మంత్రిసామల సమావేశాల్లో అనేక ప్రసంగాలు చేసింది. అనేకమంది గర్భిణీ స్త్రీలతో మాట్లాడింది. ఈ మానసిక చికిత్సా పద్ధతిని గురించి ఆమెకు బల్గేరియానుండి ఇస్వాడెన్కో పుత్తరాలు వస్తున్నాయి.

"కాన్పుబాగానే సుఖంగానే జరుగుతూందని విశ్వాసాన్ని నాలో ఎంతగా కల్గించాలో చెప్పలేను. మీకు ధన్యవాదాలు" అని బల్గేరియా నుండి కాబోయే తల్లి ఒక లేఖ వ్రాసింది. "నా శిశువు జననం కోసం వేసిన్నట్లేకే అంతా సిద్ధం చేసుకున్నాను. మగపిల్లవాడికి నీలంరంగు దుస్తులు వేయడం, ఆడపిల్ల కిమోనో ముదురు పసుపురంగు దుస్తులు వేయడం మా దేశం ఆచారం. నాకు ఆడపిల్ల పుడుతుందో, మగపిల్లవాడు పుడతాడో తెలియ మీరు జన్మించబడండి, సంతోషాన్ని మోయగలిగేటట్లు ఖాళీ విషయాలు మాట్లాడింది. మా నామె చెప్పే పద్ధతి నాకు బాగా నచ్చింది. ఇట్లు పోలెండ్ నుండి ఒకామె వ్రాసింది.

మేరీయూనుండి ఉత్తరం అందింది; "పోలియూకు ఆడపిల్ల పుట్టింది ఆమె పూర్తిగా ప్రశాంతంగా వుంది. ఆమెకు నొప్పులు ఎప్పుడు ప్రారంభమాయో, ఎప్పుడు ప్రసవించిందో ఎవరూ తెలియదు ఈ మానసిక చికిత్సా పద్ధతి ప్రజాబాహుళ్య పరిధిలో అనుసరింపబడుతుందని నా నమ్మకం."

రక్షణ నిధికి కమలా సోదరీమణుల నాట్యప్రదర్శన

గుంటూరు, జనవరి 26

జాతీయ రక్షణనిధి సేకరణకు ప్రముఖ నర్తకి కమలా కనుల, ఆమె సోదరి కుమారులు కుమారి సరస్వతి, కుమారి లక్ష్మి ఈనెల 28వ తేదీ సాయంత్రం గుంటూరు ఈ విధి నాట్యప్రదర్శనం యిచ్చారు.

గుంటూరు జిల్లా ప్రచార రక్షణ సంఘం వారితో యీ నృత్యప్రదర్శన ఈ ప్రదర్శనం ప్రముఖ, స్త్రీల కళాశాలలో జరిగింది. పురవీధులకు సంఘాలమంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు ప్రదర్శకు హాజరయ్యారు.

దశావతారములు, మండూక శబ్దం, ప్రియ నిద్రుడు, నాట్యాన్వేషణ నృత్యం, పార్వతి శివుని వర్ణించుట ఈ ప్రదర్శనలలో ప్రత్యేకాకర్షణలు.

ఈ ప్రదర్శనలకు టిక్కెట్లు అమ్మకం ద్వారా [illegible] రు. 65 జేసి రక్షణ నిధికి సమర్పణం చేయబడ్డారని మంత్రి చెప్పారు.

(వి వి.)

రక్షణ కృషిలో భారత మహిళల ముందంజ

దేశంయొక్క స్వాతంత్ర్యం, గౌరవ ప్రతిష్టలకు ఏర్పడిన ప్రమాదాన్ని, చైనా దురాక్రమణదాడు సవాలును ఎదుర్కోడానికి భారత దేశంలో మహిళలుకూడా దృఢనిశ్చయంతో ముందుకు వచ్చారు. రక్షణ నిధికి డబ్బు, బంగారం, నగలు వితరణం ఇవ్వడం, రక్తదానం, ఇతర ఆసుపత్రి దానం - ఇవే కాకుండా వాయు సర్వింగ్ వంటి అనేక సర్వీసులలో చేరడానికి ముందుకు వస్తున్నారు. మహిళా సంక్షేమ సౌకర్యాల కల్పన సంఘం ఏర్పడిన వెంటనే ఢిల్లీకి చెందిన మహిళలు 2500 మందికి పైగా నర్సులు, గుమాస్తాలు, స్టెనోగ్రాఫర్లు, టెలిఫోను ఆపరేటర్లు, అంబులెన్సులు నడిపేవారుగా పని చెయ్యడానికి తమ సంసిద్ధత తెలియజేశారు.

పూనాకు చెందిన సుప్రసిద్ధ న్యాయవాది విమాన నోటీసులు కూడా ఇంచుమించే కనీసం పాలికాట్లు నడపటానికి నా సిద్ధంలో చేర్చుకోవలసిందని కోరింది. ఉత్తర ప్రదేశ్ ని ఫరూఖాబాద్‌కు చెందిన ఒక గ్రామం సేవిక రక్షణ శిక్షణ పూర్తి అయ్యిందికనుక తనను సిద్ధంలో చేర్చుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరింది. ఢిల్లీ, దేశంలో ఇంకా ఇతర పెద్దనగరాలలో కళాశాలల విద్యార్థినులతో సహా అనేకమంది స్త్రీలు రక్షణ శిక్షణ పొందడానికి ముందుకు వస్తారు.

భారతదేశ మహిళా జాతి సమస్యలు, అఖిలభారత మహిళా సంఘం, యువతీ జనసంక్షేమ సంఘాలు ప్రారంభించిన రక్షణ్యక్రమాన్ని ఇతోధికం చెయ్యడానికి గాను మహిళా జాతి రక్షణ సంఘం, మహిళా సేవా పరిషత్సమితి, సేవా సేవాసమితి, స్త్రీ సభ్యులంతా సంఘాలు ఏర్పడాయి మహిళా సభ్యులందరూ సంఘం కలుసుకొని ప్రధాన కార్యక్రమాలు ప్రారంభించి ఇక జిల్లాలలో స్త్రీలు జనవాణ్ణి సంక్షేమ కేంద్రం ఒకటి ప్రారంభించారు.

ఈ సంఘాలన్నీ కూడా రక్షణనిధికి సమర్పణ రూపంలో బంగారం సూపంలో విరాళాలు, ఉన్ని సువ్వలు సేకరించడంలో, పట్టాలు, సహాయక సర్టిఫికెట్ వంటి విషయాలలో శిక్షణ తరగతులు ఏర్పాటు చెయ్యడంలో, జవాన్లకు పనిచేసే ఉన్ని దుస్తులు కుట్టడంలో, బహుమతులు, దుప్పట్లు యివ్వడంగానికి సంపాదించడంలో ముఖ్యమైన కృషి చేశారు.

ఇంఫాల్‌లోని అరవాసి మహిళా సమితి కీంద్రంలో స్త్రీలు మన జవాన్లకొరకై లోపల నిలువెత్తైన తుపాకీ జాకెట్లు 5000కు పైగా కుట్టి పంపగా ఇవి నైఫాన్లకు వంటివి సేకరణ.

కుటుంబ ఖర్చులో పొదుపు

దేశంలో అన్నిచోట్ల మహిళా సమావేశాలు జరిగాయి. అక్కడక్కడ చర్చలు, బంగారం వసూలు చెయ్యడమే కాకుండా ఈ సమావేశాలలో అనేకమంది స్త్రీలు తమ కుటుంబ ఖర్చు తగ్గించుకొని అల్లా అదా అయిన సొమ్ము జాతీయ రక్షణ బాండ్లలో మదుపు పెట్టాలని శపథాలు చేశారు.

బొంబాయిలో విలేపార్లేలో జరిగిన ఒక మహిళా సమావేశంలో కుటుంబం ఖర్చులో 1/4 భాగం ఆదా చెయ్యాలనీ, అందులో సగభాగం జవాన్ల సంక్షేమానికి, మిగతా సగభాగం రక్షణబాండ్లలో మదుపు పెట్టాలని నిర్ణయించబడింది.

ఎర్నాకుళం కేరళలోని సెయింట్ తెరెసా కాలేజీకి చెందిన దాదాపు 3000 మంది విద్యార్థినులు అత్యావసర పరిస్థితి ఉన్నంతకాలం తాము పౌడర్లు, స్నోలు, నూనెలు మొదలైనవి వాడమనీ, అల్లా ఆదా చేసిన సొమ్ము రక్షణ నిధికి ఇవ్వగలమని కేరళ గవర్నర్ ముందు ప్రతిజ్ఞ చేశారు. ఢిల్లీలో ఏర్పాటైన మహిళా సమావేశంలో శ్రీమతి ఇందిరాగాంధీ అధ్యక్షతన అక్కడ మాట్లాడుతూ బంగారం, సహాయం రూ 10,000 లు విరాళం సేకరించడం జరిగింది. కలకత్తాలో మహిళా సమన్వయ సంఘం ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో ఈపంథ్ అత్యవసర పరిస్థితి ఏర్పడిన ఈ తరుణంలో ప్రభుత్వానికి పూర్తిమద్దతు ఇవ్వగలదని, సంపూర్ణ సహకారం అందచేయగలదని తెలియచేసింది.

దేశభక్తి, త్యాగాలకు ఉత్తమ నిదర్శనలు

దేశభక్తి, త్యాగాలకు ఉత్తమ నిదర్శనలుగా పేర్కొనవలసిన సందర్భాలుకూడా ఉన్నాయి. ఇంపాలో ప్రముఖంగా ఎన్నదగినవాటిలో ఒకటి ఇది: సంబాయిలో అర్జాన్ పూర్ గ్రామానికి చెందిన ఒక కృషీవలుడు రూ 15,000లు విలువచేసే తన కూడా వదాన్ స్థిరాస్తి రక్షణనిధికి విరాళం ఇచ్చింది. ఆమె ఎకైక పుత్రుడు సుంబర్ సింగ్ నేపాల్ ప్రాంతంలో యుద్ధంలో దేశానికి తన ప్రాణాలనే అర్పించాడు.

ఢిల్లీకి చెందిన 85 సంవత్సరాల వృద్ధురాలు పూర్ దేవి జీవితంలో మరువలేని సన్నివేశం. 140 లు యిచ్చి తన జాతి సంరక్షణనిధికి విరాళం ఇచ్చింది. ఆమె ఈ సొమ్ము స్వయంగా ప్రధాన మంత్రి ఇందిరకు వచ్చి ఇచ్చి వెళ్ళింది. ఆమె ఒక్కరే కాదు ఇలా చేసింది. ఇట్లాంటి సందర్భాలు ఎన్నో ఉన్నాయి కొన్ని మేం సందర్భాలలో ఒకటి రెండు మాత్రమే ఉదహరించడం జరిగింది.

లక్నోలో ఆడపిల్లల జాతీయ రక్షణ నిధికి విరాళాలు సేకరించి ఆడపిల్ల జాతీయ రక్షణ నిధికి విరాళాలు సేకరించడానికి గాను ఒక టీమ్ కూడా నిర్వహించారు.

స్త్రీవిద్య - తగిన మార్పులు

ఉపాధ్యాయ ఒక విద్యార్థి స్త్రీ విద్యా వ్యవస్థతీరు వివరించి, విద్యలో కాలసిన మార్పులు విశదీకరించి. విద్యార్థులకు చక్కని సలహా లిచ్చారు, ఒకానొక పత్రికద్వారా. నచిన చదువులకు, చేసే ఉద్యోగాలకు ఎలాంటి సంబంధము లేదనేది మొదటిదోషాయింటు. నచిన చదువులకు సార్థకత అంటూ యేదీలేదు కాబట్టి విద్యార్థినుల చదువులో మార్పు అవసరమనేది రెండవ పాయింటు. అందుట్లో విద్యార్థుల సమస్యలేమనుకోండి. ఇక వ్యాసముఖ్యాంశము యేమిటంటే యెన్ని డిగ్రీలు తెచ్చుకున్నా యెంత చదువులు చదివినా చివరకు స్త్రీకి మిగిలేది కుండగోవడే. పైగా యీ చదువులవల్ల యింకొక నష్ట మేమిటంటే వంట అంటే ఏమిటో తెలియకుండాపోతుంది స్త్రీలకు.

వి. రాధ

దానివలన పుత్రోత్పాదనచేసే యీ సుఖానీ యులపాట్లు వర్ణింపనివనరములే. కాబట్టి కాలేజీచదువు లాకటం చేస్తేటము ప్రవేశపెడ్డే చాల బాగుంటుంది. ఇలా సాగిపోయిందవ్యాసము చదవగానే పటుక్కున పాత సామెత గుర్తుకు వచ్చింది. ఎక్కడవున్నాపు కొండకీ అంటేనేనంటోటే పుత్రాయాన్నంట.

వ్యాసకర్త చెప్పినట్లు చదివే చదువులు చేసే ఉద్యోగాలకే సంబంధ మంటూ లేదు. చదివేది పైన్సు అండ్ ఆర్ట్సు. చివరకి చేసేది యే జనాభ్యులు కూడ కొన్ని రోజులు గడిచేసరికి తరువాత చదివిన చదువు పూర్తిగా మరచిపోవటము జరుగుతుంది. ఇక చివరకు మిగిలేది డిగ్రీ మాత్రమే అలాగున్నది చేసేవిద్యావ్యవస్థ కాని యీ సమస్య స్త్రీలకే కాదు, పురుషులకు కూడ పుట్టుదలే గమనించాలి. ఇదుపుకి ఉద్యోగానికి సరిపోవాలనటము కష్టసాధ్యమేమరి.

కట్న పిశాచికి బాధ్యత స్త్రీ సాంఘికముగా, ఆర్థికముగా బాధ పడుతూ పోయింది ఈ కట్నమనేది నవీనవాదే వెనుకటి శంభు ప్రాంతాలు తప్పుకుంటేగాని అంతమయిందని ప్రయోజనము కనిపించడంలేదు. ఎక్కడవాడు గుర్తుకొచ్చాడు దోపిలంటే మనకు తడుముకోకుండా కొని సమస్యలుగల తెలుపుతున్నారు. ఈ కట్నభాధ పడలేకపోతే ఆడపిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటూ బాధపడుతూ స్త్రీ సమస్యలు మానసికముగా క్రుంగిపోయి చివరికి ఆత్మహత్యలకి పాల్పడుతున్నది. అయినప్పటికీ ఈపరిస్థితిలో స్త్రీ తనకాళ్ళ మీద నుంచోవాలన్న ఆశయం ఎప్పటికీ వస్తుంది; అదయినప్పుడు ఎంతగా అవసరం. దానికి విద్య కావాలి. పరిజ్ఞానము కల్గించే విద్య-

అంటేకాని పాఠశాల్లో కళాశాలల్లో కాదు.

ఇక మిగిలిపోయింది స్త్రీ విద్యలో మార్పులు. మార్పు అంటే వ్యావహారిక దృష్టిలో యిది స్త్రీ విద్య, యిది పురుషుని విద్య అని విభజించి యిక్కడుంచి ఎక్కువ శేషాలలో క్రొత్తదృష్టి ప్రారంభించాలని పుట్టేశ్వయుగాజాలు. అంటే కళాశాలలు వంటశాలలుగా రూపాంతరాలన్నమాట. సైన్స్ లేబరేటరీస్ కిచెన్‌రూమ్స్ కావాలి. ఆర్ట్సు అండ్ సైన్సు థీయరీస్ బదులు పాకశాస్త్రము బట్టీ పట్టాలి. ఇది నిజంగా హాస్యాస్పదమయిన విషయముగాని అంతకుమించి యేమీకాదు. స్త్రీ చదువేవుమో చదవాలి. అంటేకళాశాలలకి పోయిన వంట యింటి కుందేలన్న విషయం మరచిపోకూడదంటే ఏదయినా ప్రయోగానికి అప్పయి చేస్తే పైన్సులోగాని, ఆర్ట్సులోగాని నీవు సరిపోల్చుచిత్రణము, తేలును, యింగ్లీషులో నీవు నాటించిచిత్రిక్కగాని, వంటగాను. ఏదయినా సబ్జెక్టులు ఏదయినా కొంచెం పాపరుగేసి ఏదో కొంచెం యోగ్యత ఉంటేనేనా ప్రయోగం లభించేను. అంతేగాని ఆఫీసులో కూర్చుని చేసేని పుస్తకాలు కొలతలు కాదుగా.

విద్య అంటే ప్రయోగమూ అంటే ప్రస్తుతం అంతే. కాబట్టి కాలేజీలు చదువులేని మధ్యతరగతి కుటుంబాలు ఏమైపోవాలి. ఉద్యోగావశ్యకత లేకుండా కాలేజీ చదువు కావాలనుకున్న స్త్రీలకి మాత్రం సౌకర్యముగా డిస్టెన్స్ లెర్నింగ్ పద్ధతిలో కళాశాలలు ప్రవేశపెట్టాలి. అయినాకాని కాలేజీలలో కన్నా పలపటంతో (బ్యూటిఫిక్షన్) కాదేమో కంటా రాపోకుండేసే కాలేజీ చదువుల లోపములు కాదు. తప్పనిసరిగా చెప్పవచ్చును. అలాగని అంటే స్త్రీలు ఎక్కడ విషయాలలో పాల్గొనకూడదు సమంజసములేదు. అంటే విశాలము పరిస్థితులు యేమీ ఒకటిగా వుండవు

చేసే స్త్రీ అన్నిరంగాలలో కూడ రాణిస్తున్నదనే విషయాన్ని గుర్తించాలి. తనాలోచనలు గా వచ్చినపుడే స్త్రీ వ్యక్తిత్వానికి గౌరవస్థానం గా వచ్చి ఆ చదువు సిద్ధాంతి లాంటి ఆత్మగౌరవాన్ని కాపాడుకొను, విద్యతోపాటు తగిన సంస్కారాన్నిచ్చేటటువంటి చదువులో పంతొందు గాని ముందుంచేసే భవితవ్యము యూడ మన పోరాడి మనుషులు ఆడవారు మహిళలు గా మారాలంటే కాల పరిస్థితి అవసరం-" అని నిర్మమత్వం చూపిస్తుంది.

నూతన సంస్కారం స్త్రీలో కలిగిన ఆత్మ విశ్వాసాన్ని ఆ లేఖలు చూస్తాం. ఆమె చానిసగాను. ఒక స్నేహితురాలు, సహచరి, హితైషిగా ఫిర్యాదుతో వాదించింది. ఆకని లేఖ చూపింది. తన పరిస్థితిని వివరించింది. "బాగా ఆలోచించి మీకు నచ్చినట్టు చేయండి" అనడంలో తన ఆత్మాభిమానాన్ని, వ్యక్తిత్వాన్ని ప్రదర్శించింది.

సమాజంలో యూర్తి పొందుతూన్న ఒక నూతన స్త్రీ చిత్రించగలడమే ఈ నవల పొందిన ప్రజాదరణమూలం.

నిర్వాహణంలో శ్రీమతి కోడూరి కౌసల్యాదేవి చిత్రించిన సమస్యలిది. ఆమె దీ సమయిన శైలి, వ్యక్తి పాత్ర రూపం లోనికి స్థ సమస్యతో ఆమె చదువరులను స్పృశించారు.

అడ్రసు:
'మహిళాభ్యుదయం'
విశాలాంధ్ర
విజయవాడ - 4

పుస్తక సమీక్ష:

నూతన పరిస్థితులలో పాతసమస్యల రీతులు

మన దురదృష్టంవలన ప్రచురణకర్తలు పుస్తకాల పేర్లను కాపీచేస్తూ అసలు, నకలీ విశేషణాలను జోడ్చి తీరవలసిన పరిస్థితి కల్గిస్తున్నారు ప్రస్తుతం శ్రీమతి కోడూరి కౌసల్యాదేవి వ్రాసిన (అసలు) చక్రభ్రమణంతో అటువంటి ప్రసక్తి కలిగింది [దీనిని సర్వోదయ పబ్లిషర్సు, విజయవాడ-2 వారు ప్రచురించారు. వెల: రు. 5 లు.]

చక్రభ్రమణంలో కనిపించే మనుష్య స్వభావంలో కొత్తలేదు. భార్యప్రవర్తనను మరచడం అనుమానించడం, బాధించడం, ఇంట్లోంచి తరిమెయ్యడం వీటిలో నూతనత్వంలేదు. అంతా పాత పురాణమే.

కాని, ఈపాతపురాణంలోనిపాత్రలు మాత్రం నూతన సమాజపు సంస్కారాలు గలవారు. అందుచేతనే వారి మనస్వనూతనంగా పరిశీలనకు వచ్చింది.

మానవి సంస్కారం గల ఆడుది. విద్యావతి: రచయిత. గాయని. ఆమె కున్న అస్తమతులు భర్త రవీంద్రకు గర్వకారణం. అందమైన బొమ్మను అందరికీ చూపించే పిల్లవానిస్వభావాన్నే రవీంద్ర గుర్తించాడు. మిత్రులకు పరిచయం చేశాడు. వారిమన్యతిస్తేడు.

కాని, ఆతను భార్యను అనుమానించేడు.

ఈర్ష్య చేశ. అనుమానంచేశ. మనకు ఈర్ష్య కలిగించే వస్తువు మనకే వుండాలనే భావాన్ని కలిగిస్తుంది. ఆ వస్తువు మనకే చెందడం మనకు గర్వకారణం. ఈర్ష్యకు కారణమైన వ్యక్తిని మనకంటే ఉన్నతిలోనా, ఉత్తమంగా భావిస్తున్నామనేదానికి మనం అనుభవించే ఈర్ష్యయే సాక్ష్యం.

అనుమానం అల్లాకాదు. అనుమానం ఏర్పడిన వ్యక్తి మనకే వుండాలనే కోరిక వుంటుంది. "నక్కా మల్లుపన్ను కొండ! పెంగలయినవే ఆ వ్యక్తికే పుసమానాలు. అంటే త్యాగాల్లేవనేమాట. (పతి అనుమానమూ భార్యనూని విడిచిపెట్టడం చెయడం లేదంటే వానికి కారణాలు అనేకం. ఇంట్లో వండిపెట్టే దిక్కు లేకుండా పోతుందనే భయం. రుచీపెళ్ళి కాదనే భయం. పిల్లల భయం. లోకభయం అల్లాగే అనేక భయాలు. అంతేగాని ఆమె పుత్రమరాలా, ఉన్నతురాలా అనీ, ఆమె తనకే వుండాలనీ అనుకోవడం వలన కాదు.

ఈర్ష్య (స్త్రీ-పురుషుల సమాన హక్కుల్ని సూచిస్తుంది.

అనుమానం (స్త్రీ) మగవాని సొత్తు అనే భావనంచి బయలుదేరుతుంది.

అందుచేత ఈర్ష్యకూ-అనుమానానికీ సామాజిక ప్రాతిపదికలు వేరు.

ఈ నాడున్న సమాజం స్త్రీని విద్యలో, సంస్కారంలో మగవానితో సమాన స్థాయికి, కొన్ని సందర్భాలలో అతనికంటే పుష్కల స్థాయికి తెచ్చింది. అటువంటి స్త్రీని కలిగి వుండడం గర్వకారణంగా భావించే స్థితి మగవానిలో ప్రవేశించింది కూడా. కాని, అదింకా బాల్యదశలోనే వుంది. అందుకే ప్రదర్శనోత్కంఠ.

కాని, పూర్వకాలపు సత్వ బలం చదువు లేదు. స్త్రీ మగవానికి - మగని సొత్తు, ఆతనికి అధీన. ఆమె మరో మగవానితో మాట్లాడడం, ఆభయకి అనారోగ్య పరిస్థితిలో డాక్టరుగా మగవాని సాయం పొందడం కూడా ఆతని కామె మీద గల అధికారాన్ని తగ్గించేదిగానే ఆయా వస్తు. అది అన్యాయం మనిషిం చినా మూడోసనిషి సలహాకూ, సవరణకూ కూడా అక్కడ స్థానంలేదు.

ఈ సమస్యా హీనాపేక్ష ప్రభుతా సర్వతోముఖి

[భార్యమీద భర్తకు సర్వసంపూర్ణమైన అధికారం వుంది.]

ఆతడు భార్యను మిత్రులకు ప్రదర్శించడంలో కూడ ప్రభుధర్మమే మూలకారణం!

అంటే కొత్త సమాజంలో వచ్చిన అభివృద్ధికీ, పూర్వసమాజంలోవున్న మానవుడు స్త్రీ పురుషుల్ని ఒకానొక, వంటబట్టించుకున్న భావనాభేదానికీ వైరుధ్యం ఏర్పడింది.

భర్త పరిత్యక్త క్షిణుడు పూర్వపరిజేదనా, నిస్సహాయ జీవితస్వభావం వలనే మగవాడుంటుంది. ముఖ్యంగా పూర్వసమాజ పరిస్థితులలో దానికాకారణం, ఆమె తండ్రికి కూడా దిక్కులేనిదై పోతుంది. ఆసమాజంలో ఆమె బ్రతకి బ్రతుకు దారిలేదు.

కాని, నూతన సమాజంలో స్త్రీకి-ముఖ్యంగా చదువు ఏమాత్రం వున్న స్త్రీకి నా బ్రతుకు గలదనే ధైర్యంలభించింది. ఆధైర్యం ఈ నవలలో మాధవి భర్తకు వ్రాసిన జాబులో లేఖామాత్రంగా కనిపిస్తూనే వుండడం

రేడియో

బుధవారం, జనవరి 30
తేదీ 10
శకం 1884

విశాఖపట్నం (840 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 సుప్రభాతం; 6-35 కార్యక్రమ వివరణ; 6-45 భక్తి రంజని; 6-55 సూక్తి ముక్తావళి; 7-0 తె. వా; 7-15 నేటి విశేషం; 7-20 విజయవాడవలె; 7-45 సుబల సంగీత్; 8-0 ఆం. వా; 8-15 పి. ఎస్. లక్ష్మి: గోటువాద్యం; 9-0 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-40 ఊపాఠశాలలకు; 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉద్యా); 12-30 కార్మికుల కార్యక్రమం (వి. 8); 1-30 బాలకృష్ణరావు: ఖయాల్; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-0 హై. వి. వలె; 2-10 ఉ. వా; 2-20 హై. వి. వలె; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం 5-0 స్థానిక ప్రకటనలు; 5-5 ప్రాం. వా; 5-20 కన్నడ శ్రోతలకు; 7-0 తె. వా; 7-15 ఆదాన్, ప్రదాన్; 7-30 ఉ. వా; 7-45 ప్రసంగం (ఉద్యా); 7-50 విశాఖ సంగీతం; 8-0 నాటకం (వి. 8); 8-30 ఫి. 8లే; ఆంగ్లం 8-55 ప్రస్తుతాంశం; ఆంగ్లం 9-0 ఆం వా; 9-15 ఇండియా అండ్ ది డ్రామా; ఆంగ్లం 9-30 విజయవాడ వలె; 10-0 ఖయాల్; 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 సుప్రభాత్; 6-35 కార్యక్రమ వివరణ; 6-45 భక్తి రంజని; 6-55 సూక్తి ముక్తావళి; 7-0 తె. వా; 7-15 నేటి విశేషం; 7-20 విజయవాడవలె; 7-45 సుబల సంగీత్; 8-0 ఆం. వా; 8-15 పి. ఎస్. లక్ష్మి: గోటువాద్యం; 9-0 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11-40 ఊ పాఠశాలలకు; 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉద్యా); 12-30 కార్మికుల కార్యక్రమం (వి. 8); 1-30 బాలకృష్ణరావ్ తున్: ఖయాల్; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-0 హై. వి. వలె; 2-10 ఉ. వా; 2-20 హై. వి. వలె; 2-30 ప్రసార సమాప్తి.

సాయంత్రం 5-0 స్థానిక ప్రకటనలు; 5-5 ప్రాం. వా; 5-20 కన్నడ శ్రోతలకు; 7-0 తె. వా; 7-15 ఆదాన్, ప్రదాన్; 7-30 ఉ. వా; 7-45 ప్రసంగం (ఉద్యా); 7-50 విశాఖ సంగీతం; 8-0 నాటకం (వి. 8); 8-30 ఫి. 8లే; ఆంగ్లం 8-55 ప్రస్తుతాంశం; ఆంగ్లం 9-0 ఆం వా; 9-15 ఇండియా అండ్ ది డ్రామా; ఆంగ్లం 9-30 విజయవాడ వలె; 10-0 ఖయాల్; 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

89.42 మీ (3355 కిలోహెర్జ్)

ఉదయం: 6-30 హై. ఎ. వలె; 7-45 ప్రసార సమాప్తి.

49.03 మీ 6120 కిలోహెర్జ్)

8-0 హై. ఎ. వలె; 9-0 సమాప్తి.

42.02 మీ (7140 కిలోహెర్జ్)

మధ్యాహ్నం: 11-40 హై. ఎ వలె; 12-10 వయోలిన్: నిలుకు విద్వాంసులు; 12-30 హై. ఎ. వలె; 2-0 వాతావరణ సూచన, పి ఎస్. లక్ష్మి: గోటువాద్యం; 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోహెర్జ్)

సాయంత్రం: 6-0 హై. ఎ వలె; 6-20 గ్రామస్థుల కార్యక్రమం; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 కర్ణాటక సంగీతం; 8-0 హై ఎ వలె; 10 0 సంగీతామృతం; 10-30 హై. ఎ. వలె; 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోహెర్జ్)
60.98 మీ (4920 కిలోహెర్జ్)

ఉదయం 6-45 మంగళగానం. 7-0 తె. వా; 7-15 వాద్యగోష్ఠి; 7-30 శ్రేయిది కుర్వాళ్; 7-50 వాద్య సంగీతం; 8-0 ఆం. వా; 8-15 ప్రసార సమాప్తి.

49.30 మీ (6085 కిలోహెర్జ్)

మధ్యాహ్నం: 12-0 కార్మికుల కార్యక్రమం; 12-30 మా పాఠశాలలకు 1-0 కదంబం; 1-30 ఆం. వా; 1-40 గీతిమంజరి; 1-50 తె. వా; 2-0 మనోగీతం; 2-10 ఉ. పాఠశాలలకు; 2-40 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-0 ఆం. వా; 6-5 ప్రాంతీయ శ్రేయిజిళ్; 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమ వివరణ (తమిళం); 6-35 పురోగమి సూచకం (తమిళం); 6-50 కదంబం; 7-0 తె. వా; 7-15 బృందగానం; 7-30 సంగీతమాల; 8-0 నాటిక (వి 8); 8-30 కవియూర్ సి. కె. రెడ్డి; 8-55 ప్రస్తుతాంశం; ఆంగ్లం 9-0 ఆం. వా; 9-15 ఫి 8లే; ఆంగ్లం 9-30 సూచకం-తెలుగు (గాంధీ జాతీయ పాథేయం గా); 9-50 పాశ్చాత్య సంగీతం; 10-35 వే ప్రసార సమాప్తి.

దేశరక్షణ ముఖ్యమా? కాంగ్రెస్ ప్రయోజనం ముఖ్యమా?

కమ్యూనిస్టులనే కారణంగా గ్రామరక్షణ కమిటీలనుండి పంచాయతీ అధ్యక్షుల తొలగింపు పూర్తిగా అన్యాయమని ఖండన

కోమారు, జనవరి 26

దివి తాలూకా కోమారు పంచాయతీ అధ్యక్షులు శ్రీ చల్లపల్లి శ్రీనివాసరావు గారు క్రింది ప్రకటన చేస్తున్నారు:

కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆవనిగడ్డ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పక్కిపట్ల బాబూరావు గారు గ్రామస్థాయిలో (ఆంధ్ర ప్రభుత్వం వారి జి. వో. ఎం. ఎస్. 1573/ తేదీ 24-12-62 ప్రకారం) ఏర్పాటు చేయబడిన అత్యవసర కమిటీల అధ్యక్షుల విషయంలో 7 మంది ప్రకారం కోమ్యూనిస్టులు జేసుకుని ఉల్లిపాలెం, చిగోలులంక గొల్లపాలెం గ్రామపంచాయతీ అధ్యక్షులను తొలగించారు. ఇందులో ఉల్లిపాలెం గ్రామ పంచాయతీ అధ్యక్షులు శ్రీ కంగుల వెంకటేశ్వరావుగారిని తొలగించి ఆస్థానంలో ప్రభుత్వం చే నాగడ అనర్హత స్థానం నుండి తొలగింపబడిన శ్రీ పిడ్డి సేని అమ్మయ్యగారిని వేశారు. శ్రీ పిడ్డి సేని అమ్మయ్య లోగడ గ్రామంలో అనేక అరాజక చర్యలకు కారకుడేనంటూ క్రిమినల్ కేసులుకూడా నడవబడుతున్నవి. 1961 జూలైలో ఉల్లిపాలెం పంచాయతీకి శ్రీ కంగుల వెంకటేశ్వర్లుగారు అధ్యక్షులుగా ఎన్నికైనారు. కొత్తగా ఎన్నికైన శ్రీ అధ్యక్షులకు పిడ్డి సేని శ్రీ అమ్మయ్య ఈ రోజులలో పంచాయతీ రికార్డులు, పర్మిషన్లు, యితర ఆస్తులు అప్పగించి యుండలేదు. ఈ విషయంలో జిల్లా పంచాయతీ ఆఫీసు ప్రభుత్వం వారికి అమ్మయ్యపై చర్య తీసుకోవలసినదిగా కూడా వ్రాసియున్నారు. అలాంటి వ్యక్తి గ్రామ అత్యవసర కమిటీకి చైర్మన్ గా ఉండి గ్రామంలో శాంతి భద్రతలు కాపాడవలసిందో, లేక ఈ అవకాశం తీసుకొని మరల గ్రామంలో అరాజక పరిస్థితులు కల్పించవలసిందో ఈ ప్రాంతం ప్రజానీకం అందరకు తెలుసును!

అలాగే చిగోలులంక లో శ్రీ సనకా బాలకోటయ్యగారిని తొలగించి కాంగ్రెసు పార్టీకి సంబంధించిన శ్రీ సనకా చౌదరిని వేసినారు.

గొల్లపాలెం అధ్యక్షులు తొలగించి ఆయన స్థానంలో గ్రామకరణం శ్రీ చామర్తి సత్యనారాయణగారిని వేశారు.

ఈకంగా తమ అధికారములను ఉపయోగించుకుంటూనూ శ్రీ గ్రామకరణాధ్యక్షుల కన్నా తమ పార్టీ ప్రయోజనములే ప్రధానంగా కనుపడుతున్నవి. ఈ పద్ధతులు అవలంబించి యీలాగుగా చేయడం అనవసరమైన బ్లాకులో రక్షణనిధి వసూళ్ళు చాలా మందకొడిగా జరుగుచున్నవి.

ఈ అత్యవసర పరిస్థితులను ఆధారం చేసుకుని పార్టీ ప్రయోజనములను పెంపొందించుటకు కాంగ్రెసువారు ఎలా ప్రయత్నించేయుచున్నారో ప్రజలు అర్థంచేసుకొంటున్నారు. అందువల్ల రోజులు 7 మరియు అంతకంటే ప్రజలచే ఎన్నుకొనబడిన అధ్యక్షుల ఆధ్వర్యములో రక్షణ కమిటీలను ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాము.

కమ్యూనిస్టు నాయకులను విడుదల చేయండి

శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డి గారి విజ్ఞప్తి

వెంకటేశ్వరపురం, జనవరి 27

శాంతి సంఘ నాయకులు శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డిగారిలా ప్రకటిస్తున్నారు.

"చైనా-ఇండియా సరిహద్దు తగాదా విషయంలో శ్రీ జవహర్ లాల్ నెహ్రూ వైఖరినే దేశంలోని అత్యధిక ప్రజలు బలపరచుచున్నారు. దేశరక్షణ విషయంలో నేటి వ్యాప్త పరిస్థితులేమీ లేదు.

చైనా వైఖరిని నిరసించుచూ యితర దేశాల కమ్యూనిస్టుపార్టీలుకూడా ఈ తగాదా త్వరగా పరిష్కారం గావలెనని మనస్ఫూర్తిగా కోరుచున్నవి.

పంచశీల ప్రధాని నాయకత్వాన ఇండియా-చైనా తగాదా పరిష్కారానికి తీవ్రమైన కృషి జరుగుచున్నది.

ఈ పరిస్థితులలో కమ్యూనిస్టు పార్టీ నాయకులను, శాసన సభ్యులనూ డిటెన్షన్ లలో వుంచడం విచారకరం

శాసనసభ్యులు జైళ్ళలో వుండడం ద్వారా, ప్రజల సమస్యలు ప్రభుత్వానికి తెలియబరచడంలో చాలా కష్టముగా వున్నది. శాసనసభలు త్వరలో సమావేశమవనున్నవి. శాసనసభ్యులు శాసనసభలలో అనేక సమస్యలపైన మాట్లాడటం అత్యవసరం. దేశరక్షణకు సంపూర్ణ సహకారం ప్రభుత్వానికి యివ్వవలసిన అవసరాన్ని గురించి, రైతులలో కార్మికులలో చెప్పడం ముఖ్యమైన విషయం.

దీన్ని ప్రభుత్వం గుర్తించి డిటెయిన్ చేయబడిన కమ్యూనిస్టు ప్రజా ప్రతినిధులను, నాయకులను విడుదల చేయవలెనని విజ్ఞప్తి చేయుచున్నాను."



పనులులేని స్వర్ణకారులకు భృతిగా బందరులో బియ్యం సేకరణ

ఆంధ్రప్రదేశ్ రజత, స్వర్ణ కర్మకారుల మహాసభ

ఫిబ్రవరి 4 వ తేదీన బందరులో జరుపనిర్ణయం

బందరు, జనవరి 26

ఆంధ్రప్రదేశ్ రజత, స్వర్ణ కర్మకారుల మహాసభను వచ్చే ఫిబ్రవరి 4 వ తేదీన బందరు (బులకలపూడి) లో జరపాలని ఇక్కడ జరిగిన ఈ వృత్తి ముఖ్యుల సభలో తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్ బంగారు, పండి పని వారల మహాసభ సమాలోచనా సభ 05 తేదీన బందరు (బులకలపూడి దేవ పంచక్షేత్రము) లో జరిగింది. ఈ సభకు ఆంధ్రప్రదేశ్ లో పలుతావులనుండి వృత్తి ముఖ్యులు వచ్చారు. ఇందులో పాల్గొన్న వారిలో చిత్రపూరి నాగభూషణాచార్యులు, ఎర్రోజు మాధవాచార్యులు, నందిపాటి నిర్మలాచారి, దేవి కోటేశ్వరరావు, చోడవరపు కామరాచార్యులు, మంగళగిరి దక్షిణామూర్తి, కంటిగుంపస్వామి, కూరగాయ్యలు, లక్ష్మీకాంతాచారి, త్యాగి సత్యనారాయణ, దాసు నాగభూషణాచార్యులు, కురువల్లి జ్వాలాచారి, చెరుకూరి కాళహస్తీశ్వరాచార్య మున్నగువారు వున్నారు.

ఈ సభకు శ్రీ సాలిపల్లి వీరభద్రయ్యగారు అధ్యక్షతత వహించారు. ప్రభుత్వం వారు ప్రస్తుతం అమలు జరిపిన బంగారు కంట్రోలు నిబంధనలవల్ల పండి బంగారపు పని వారలు నిరుద్యోగులై వారని ప్రతివారు వివేచించారు.

ఈ విషయమై ఫిబ్రవరి మొదటి వారములో మహాసభ బందరులో జరుపుటకు నిశ్చయించబడింది. ఈ సభకు శ్రీ గారాల రాధాకృష్ణయ్యగారిని అధ్యక్షులుగా నిర్ణయించారు.

(శ్రీ దామోదరం సంజీవయ్య, కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, రాష్ట్ర పరిశోధక శాఖా మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్యగార్లను ఆహ్వానించుటకు తీర్మానించారు.

ఇప్పటికు నిర్ణయించిన 14 కారట్లు బంగారంతో వస్తువులు తయారుచేయుట అసంధ్యమని తేలినందున బంగారపు క్వాలిటీని 20 కారట్లకు హెచ్చించవలసినదిగా ప్రభుత్వము కోరారు.

బంగారు డెలుకు, పనివారికి, ప్రత్యేకముగా లైసెన్సులు యేర్పాటు చేయవలెను, పనివారి లైసెన్సు ఫీజు రెండు రూపాయలకు తగ్గించవలెను కోరారు

సంఘ కార్యదర్శి శ్రీ ముక్కిపూడి కోటేశ్వరరావుగారి వందనములతో సభ సమాప్తి అయింది.

స్వర్ణకారులకు వేరే వృత్తి చూపాలి

కాకినాడ, జనవరి 21

అఖిలభారత వృత్తి కళాకారుల సంఘపు అధ్యక్షులు శ్రీ డి. ఎన్. ప్రకాశరావుగారు బంగారు కంట్రోల్ ఆర్డినెన్సు ప్రభావంగా దేశ వ్యాప్తంగా లక్షలకొద్దీ వృత్తి కళాకారులు నిరుద్యోగులు అయినారనీ, ఆలకికి కుటుంబపు తున్నారనీ, వారి వృత్తుల వారు పని చేయడానికి వీలుండేటు 18 కారెట్ల బంగారంతో పనులు జేసుకోవచ్చునని కోరుతూ కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయికి ఒక మెమొరాండం పంపించారు.

అదిసాధ్యం కాకపోతే వారికి వేరే వృత్తులలో శిక్షణనిచ్చి పని, జీవితోపాధి కల్పించాలని వారు కోరుతున్నారు.

విజయనగరం స్వర్ణకారుల సమావేశం

విజయనగరం, జనవరి 26

విజయనగరంలోని స్వర్ణకారుల స్వీయ సమావేశం, పురోహితసంఘం అధ్యక్షులు, శాసన సమస్త సభ్యులు అయిన శ్రీ అప్పసాని అప్పన్నదొరగారి అధ్యక్షతన జరిగింది. భారతి రక్షణ, ఉత్పత్తిశాఖా మంత్రి శ్రీ కుమారస్వామి పేరున విజ్ఞప్తిపత్రం తయారు చేశారు.

14 కేరట్లు బంగారంతో నగలు చేయుట చాలా కష్టమని అందువలన 18 వ కేరట్లు బంగారంతో నగలు చేయుటకు తమకు అవకాశం కల్పించవలసినదనీ, అలాగే యుద్ధకాలపు ప్రభుత్వము వారు అవకాశం లేనియెడల రక్షణ కార్మికులుగా తీసుకొని వృత్తులు నేర్పుటకు తగిన శిక్షణ గా కాలాలలో తగు రీతిని వృత్తులు చూపి తమ నిరుద్యోగ వాతావరణం నుండి రక్షించవలసినదిగా అందులో వారు కోరారు.

సభాధ్యక్షులు మాట్లాడుతూ ఈ విషయంలో ప్రభుత్వ స్థాయిలో తాము చేయవలసిన సహాయం చేయుటకు కృషి చేస్తానని కొన్ని సవరింపులను అవకాశం వున్నయెడల ప్రయత్నిస్తానని తెలిపారు.

అనంతరం శ్రీ నాగమల్లి (ప్రజా శ్రీ పట్నాల లింగయ్య గారి (కాన్సులు) శ్రీ రామసంగునాయుడు తదితరులు సంఘం సత్వర దర్శనలు పూర్తి నిర్వహించారు.

విజయనగరం స్వర్ణకారులకు ఒక్కొక్కరికి రు. 10 లు యిచ్చినట్లు లోగడ ప్రకటించిన వార్త పొరపాటు అప్పటికున్న కార్మికుల బాకీలు రద్దు చేశారు. (వి.వి.)

అద్దంకి సమావేశం

అద్దంకి, జనవరి 25

అద్దంకి గ్రామంలో పంచాయతీ ఉపాధ్యక్షులు శ్రీ ఎ. నాగభూషణశాస్త్రిగారి ఆధ్వర్యంలో స్వర్ణ కార్మికుల సమావేశం 23 వ తేదీన జరిగింది. శ్రీ ఎ వెంకటాచారిగారి అధ్యక్షతన జరిగింది. బంగారు నిబంధనలవలన వరం

జాతీయ రక్షణ నిధి వివరాలు పంపుమని ఎ. పి. టి. యు. సి. విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 26

కేంద్రప్రభుత్వం తమ ఆదేశములలో కార్మికులు, చందాలు జాతీయ రక్షణనిధి వివరాలు వెంటనే అందజేయగ సంఘాలన్నీ ఏ. పి. టి. యు. సి. ఆఫీసుకు తెలుపవలసిందిగా కార్యదర్శి శ్రీ జోళ్ళభట్ల సత్యనారాయణగారు కోరుచున్నారు.

అదేవిధంగా ఎంతెంతమంది సైనికులుగా గాని, టెక్నీషియన్లుగా గాని చేరడానికి పేర్లు యిచ్చిరంటే, ఎంతమంది గర్భదారులు కావడానికి పేర్లు యిచ్చిరంటే కూడా తెలుపాలని కోరారు.

తిరుపతిలో మృదంగ విద్వాంసుని ఘన సన్మానం

అనేకమంది విద్వాంసుల బహూకరణలు

తిరుపతి, జనవరి 26

తిరుపతి కళ్యాణకట్ట మిరాశి సంఘం వారి ఖర్చున మందారంపట్ల ప్రత్యేకముగా ఆలంకరించబడిన పూలపందిరిలో 19 వ తేదీన ప్రఖ్యాత మృదంగ విద్వాంసులు, ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సంఘపు ఉపాధ్యక్షులు శ్రీ పి. యం. మునిరామయ్యగారికి ఘన సన్మానం జరుపబడింది. సన్మానసభకు ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ ఆర్. బి. రామకృష్ణంరాజుగారు అధ్యక్షత వహించారు.

సన్మానమునకు ముందు వివిధ వాద్యములతో శ్రీ మునిరామయ్యగారిని పురవీధులలో ఊరేగించారు. ఆంధ్రప్రదేశ్ నలుమూలలనుండి వచ్చిన వారి శిష్యులు, తమిళ, కన్నడ, ఆంధ్ర ప్రముఖ విద్వాంసులు సుమారు 2000 మంది ఊరేగింపులో పాల్గొన్నారు. పుర ప్రముఖులు అనేకమంది వారికి పూలమాలలు వేశారు.

సన్మాన సభలో సంగీత కళానిధి శ్రీ చిక్కొలు సుబ్రహ్మణ్యం పిళ్లే (యస్. వి. మ్యూజిక్ కాలేజి ప్రొఫెసర్) శ్రీ మునిరామయ్యకు పట్టు పీతాంబరములు బహూకరించారు.

తిరుపతి-తిరుమల వేంకటేశ్వరస్వామి ఆస్థాన ప్రథమ నాదస్వర విద్వాంసులు, నాదస్వరవిద్యాశిరోమణి, సంగీతకళానిధి, శ్రీ పి. యస్. వీరుస్వామిపిళ్లగారు సువర్ణ నటరాజ విగ్రహాన్నిచ్చి శ్రీ మునిరామయ్యగారి డోలుకు అలంకరించారు.

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ అకాడమీ సభ్యులు నాగస్వర విద్వాంసులు శ్రీ "నాదబ్రహ్మ" నాదకళాధర, శ్రీ దాలిపర్తి పిచ్చిహరిగారు, సువర్ణ పింఛం తలాట ఘంటా కంకణం శ్రీ మునిరామయ్యకు బహూకరించారు. అఖిల భారత డోలు వాద్య చక్రవర్తి, బాలసంగీత భూషణ శ్రీ యస్. పి. రామచంద్రపిళ్లగారు బంగారు డోలు పుల్లను బహూకరించారు. ప్రఖ్యాత నాదస్వర విద్వాంసులు శ్రీ కె. సి. శివాభరణం గారు సువర్ణ సరస్వతీ విగ్రహ పతకాన్ని యిచ్చారు. సన్మానసభకు అధ్యక్షులు తిరుపతి-తిరుమల కళ్యాణ కట్టమిరాశి ధర్మకర్తల సంఘ అధ్యక్షులు శ్రీ సంతుమాగారు శేష రామయ్యగారు రు 1,500 లనిధిని, శ్రీ మునిరామయ్య శిష్యులు రు 1,500 లు నిధిని శ్రీ మునిరామయ్యకు సమర్పించారు. సన్మాన సంఘ కార్యదర్శి శ్రీ పసుమర్తి రాజారావుగారు సన్మాన పత్రమును సమర్పించారు.

ఈ సన్మానసభ తరువాత ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు శ్రీ పొన్నాడ వెంకటాద్రి, కార్యదర్శి శ్రీ కాలిపట్ల శేషయ్య, 'నాదబ్రహ్మ' 'నాదస్వర విద్వాన్' జనాబ్ షేక్ చిన పీరంహాజీ (బులకలూరి పేట), నాదస్వర విద్వాంసులు శ్రీ సంగెంగన్ జెంకయ్య), మద్రాసు డోలు కళాశాల ఉపాధ్యాయులు శ్రీ వి. పళనిసేలు పిళ్ళై, తిరుమల దేవస్థాన కళాశాల డోలు ఉపాధ్యాయులు శ్రీ అన్నవరపు బసవయ్య, నాదస్వర విద్వాన్ శ్రీ అలివేలి వెంకయ్య (పీరాల), వయోలిన్ విద్వాంసులు శ్రీ జి. గురుస్వామి (అప్పుకొయుంటు), నాదస్వర విద్వాన్ శ్రీ ఎ. యస్. మునికృష్ణయ్య, చిత్తూరు జిల్లా పరిషత్ అధ్యక్షులు స్థానిక శాసన సభ్యులు శ్రీ ఆర్. నారాయణరెడ్డి, తిరుపతి పురపాలక అధ్యక్షులు శ్రీ పి. యస్. గురవారెడ్డి చిత్తూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు కె. ఆదికేశవులు నాయుడు; వరదరాజులుపురం ప్రముఖులు హాజరయ్యారు. (వి. వి.)

గట్టులో పిన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు వింటున్నామని, కావున ప్రభుత్వం యీ కార్మికులకు సాంకేతిక వృత్తులలో తర్ఫీదునిప్పించి కర్మాగారములలో వృత్తులు చూపించవలెనని తీర్మానించారు.

శ్రీ ఎ వెంకటాచారిగారు అధ్యక్షులుగా సంఘాన్ని ఎన్నుకొన్నారు.

సభలు-సమావేశాలు

తూర్పుగోదావరి జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సమావేశం జనవరి 31, ఫిబ్రవరి 1 తేదీలలో రాజమండ్రిలో జరుగుతుంది. సభ్యులంతా జనవరి 31 వ తేదీని మధ్యాహ్నం 3 గంటలకే రాజమండ్రి చేరుకోవాలని కోరబడుతున్నారు.

క్రీడలు

శ్రీకాకుళంజిల్లాలో రక్షణ నిధికి జబర్దస్తీ వసూళ్లు

అయ్యా,

శ్రీకాకుళం జిల్లా పరిషత్ చేత తాలూకాలలో భూమిశిస్తు పై రూ. 1 కి 25 న.పై చొప్పున జాతీయ రక్షణనిధి వసూళ్ళ నిమిత్తం గ్రామాధికారులు, సమితి, పురోగాములు ప్రజలనుండి బలవంతపు వసూళ్ళకు పాల్పడుచున్నారు. ఈ విధానాలు చాలా అక్రమము గానూ, అన్యాయముగానూ, పున్నవి.

కొన్నిచోట్ల భూమిశిస్తు వసూలు చేయక పెళ్ళి అసలు విషయము చెప్పకుండా బలాత్కారముగా వసూలు చేసి రక్షణనిధి వసీలు యిస్తున్నారు. "ప్రస్తుతము యివ్వలేము, అయినా తప్పకుండా కట్టుతాను అయినా యిస్తు"ని అడుగుతుంటే, నిధి వసూళ్ళకు ఆటంకము కలుగజేస్తున్నారని మీపేర కేసు పెట్టామంటూ వారిని తహసీల్దారువారి ఆఫీసుకు పిలుస్తున్నారు. ఈ విధమైన వసూళ్ళ పద్ధతులవల్ల రైతులు భయపడుతున్నారు.

నరసన్నపేట తాలూకాలో నాలా ధారగ్రామములలో పాతికిస్తుపైన పాటలా వసూలు చేస్తున్నారు. మెట్టగ్రామములలో ఆదనపుశిస్తులు ప్రకారము వచ్చిన మొత్తము నిస్సుపై పాటలా వసూలుచేస్తున్నారు. దీనితో క్రమంలేకుండా పుంది ప్రజలను యిబ్బంది పరచడంవలన యీ వసూళ్ళకన్న చిలుకైన సాయిభూతి నష్టపడుతుంది.

ఇట్లు,
మామిడి అప్పలనాయుడు,
తా॥ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి

గ్రామకరణం సమితి సభ్యుడుగా ఎన్నికకావటం చట్టబద్ధమా?

ఆర్యా,

తూర్పు గోదావరిజిల్లా అడ్డతీగల సమితిలో 20 వ వరం గ్రామకరణం శ్రీ మైలవరపు వేణుగోపాలరావు గారు సంఘ సేవకుడుగా పోటీచేసి ఒక్క ఓటు తేడాతో సభ్యుడుగా గెలుపొందారు.

నడదాసు గ్రామ పంచాయతీ పట్టం రిత్యా గ్రామకరణం ఎన్నికలలో పోటీ చెయ్యరాదని ఉన్నది.

దీనినమసరించి మేము జిల్లా, రాష్ట్ర అధికారులకు అర్జీలు పెట్టి సుమారు నాలుగు మాసములైనది. పై అధ్యక్షుని పదవ్యాన్ని రద్దుచెయ్యలేదు. కనీసం విచారణ జరిపించకపోవటానికి కలకారణాలేమిటో తెలియక సమితిలోని ప్రజలకు, మాకు ఆశ్చర్యాన్ని కలిగిస్తూంది.

ఈ ఎన్నికలో అధికారం, ద్రవ్యమర్యాదలకోసం గాలు నిష్పలనిడిగా జరిగినవని చెప్పుటానికి ఈ కారణం ఎన్నికే ఒక ఉదాహరణ. ఇది ఎందుకుకలిగెనో ఈ క్రింది కొన్ని విషయాలను తెల్పితే స్పష్టమవుతుంది.

1. శ్రీ హనుమంతు సత్యనారాయణ ఎన్నికలను సమర్థించి పనిచేసిన వారు సంఘ కార్యదర్శి శ్రీ పసుమర్తి రాజారావుగారు పన్నాన పత్రిమును సమర్పించారు.

ఈ సన్నాహసభ తరువాత ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు శ్రీ పొన్నాడ వెంకటాద్రి, కార్యదర్శి శ్రీ కాలిపట్ల శేషయ్య, 'నాదబ్రహ్మ' 'నాదస్వర విద్వాన్' జనాబ్ షేక్ చిన పీరంహాజీ (బులకలూరి పేట), నాదస్వర విద్వాంసులు శ్రీ సంగెంగన్ వెంకయ్య), మద్రాసు డోలు కళాశాల ఉపాధ్యాయులు శ్రీ వి. పళనిసేలు పిళ్ళై, తిరుమల దేవస్థాన కళాశాల డోలు ఉపాధ్యాయులు శ్రీ అన్నవరపు బసవయ్య, నాదస్వర విద్వాన్ శ్రీ అలివేలి వెంకయ్య (పీరాల), వయోలిన్ విద్వాంసులు శ్రీ జి. గురుస్వామి (అప్పుకొయుంటు), నాదస్వర విద్వాన్ శ్రీ ఎ. యస్. మునికృష్ణయ్య, చిత్తూరు జిల్లా పరిషత్ అధ్యక్షులు స్థానిక శాసన సభ్యులు శ్రీ ఆర్. నారాయణరెడ్డి, తిరుపతి పురపాలక అధ్యక్షులు శ్రీ పి. యస్. గురవారెడ్డి చిత్తూరు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు కె. ఆదికేశవులు నాయుడు; వరదరాజులుపురం ప్రముఖులు హాజరయ్యారు. (వి. వి.)

అభినందన

కర్నూల్ జిల్లా ఆళ్ళగడ్డ చిల్డ్రన్ కథక్ సంఘం ప్రారంభోత్సవం ఆనవరి 30 వ వారపరిధిలోనూ శ్రీ స్వామి శివానంద గారి అధ్యక్షతన జరగనున్నదు పత్రికలు సంఘ సేవకులు కళాకారులు చేస్తున్న వ్యక్తిగతంగా సమర్థించిన విశాలాంధ్ర కార్యనిర్వహణ రు 116/- రక్షణ నిధికి సమర్పించుటకు తీర్మానించారు.

బేతపోలు

బేతపోలు యస్. జి. వి. యస్. జి. ఎం. హైస్కూలు హెడ్మాస్టర్ శ్రీ వెంకటశాస్త్రి రు 116 లు, విద్యార్థులు రు 88 లు, స్కూలు స్టేజిపై నుండి రు 1725 లు రక్షణనిధికి ఇచ్చారు.

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, జనవరి 28

విజయవాడ రిజర్వ్ ఆఫీసర్ సేకు అందజేసిన ఉత్పత్తిదారుల నుండి కొనుగోలుచేసిన టోకు ధరలు. (ఒక క్వింటాల్) 100 కిలోగ్రాములు, తేడా 220½ కొనులు:

ధాన్యం

సంబల్లు విజయవాడ	రు. 44-00	35-50
,, కాకినాడ	42-10	34-21
ఆక్కుర్తు: విజయవాడ	87-00	82-21
,, తాడేపల్లిగూడెం	84-31	81-21
,, కాకినాడ	88-15	81-17
,, ఆముదాలవలస		81-33
సన్నరకపు కాటుకలు:		
తాడేపల్లిగూడెం	86-34	82
సన్నాలు: ఆముదాలవలస		83
కొలుకొలుకులు: నెల్లూరు	44-12	

మిల్లు బియ్యం

సంబల్లు: విజయవాడ	రు. 75-50	
సన్నాలు: ఆముదాలవలస	53-93	
ఆక్కుర్తు: విజయవాడ	58-00	48.50
,, తాడేపల్లిగూడెం	56-76	51-35
,, కాకినాడ	55-98	48-28
,, ఆముదాలవలస		50-89
సన్నరకపు కాటుకలు:		
,, తాడేపల్లిగూడెం	62-16	
సంబల్లు కాకినాడ	69-66	
,, చిత్తూరు	77-78	
కొలుకొలుకులు: నెల్లూరు	69-75	

వేరుశనగ

కాయలు విజయవాడ	రు. 62-00	
,, ఆదోని	57-75	
,, విజయనగరం	51-19	
పప్పు విజయవాడ	85-00	
,, ఆదోని	76-00	
,, నంద్యాల	—	
,, విజయనగరం	76-00	
నూనె విజయవాడ	161-00	
,, నంద్యాల	—	
,, ఆదోని	154-40	
,, విజయనగరం	156-44	

అపరాలు

శెనగలు: విజయవాడ	రు. 40-09	
,, గుంటూరు	42-00	
,, ఆముదాలవలస	46-28	
మినుములు: విజయవాడ	70-00	
,, గుంటూరు	70-00	
,, ఆముదాలవలస	59-17	
పెసలు: విజయవాడ	45-00	
,, ,, పప్పు	44-00	
,, గుంటూరు నల్లవి	—	
,, ఆముదాలవలస	44-17	
శెనగలు: విజయవాడ	43-00	

జొన్నలు

అనంతపురం	తెల్లవి 33-00

బెల్లం

మొదటిరకం, అనకాపల్లి	రు. 54-40	
మూడవరకం అనకాపల్లి	48-10	
మొదటిరకం, చిత్తూరు	68-52	
మూడవరకం ,,	58-35	

జీడిపప్పు

చేటపాలెంలో:

అమెరికాకొరకం	రు. 434-00	
,, కకినాడ	430-00	
,, బర్మలు	380-00	
,, ముక్కలు	300-00	

మిర్చి

జి. 2 రకం గుంటూరు	రు. 880-00

భారతదేశం విద్యారంగాలకు కాంబోడియా నేత జోహార్లు

రాష్ట్రపతి విందు - సిహనౌక్ ప్రసంగం

న్యూఢిల్లీ, జనవరి 25: భారత కాంబోడియాదేశాలు, తాము ఎన్నుకున్న, రాజకీయ, సిద్ధాంత సంబంధమైన విధానాల విషయంలో స్వాతంత్ర్యం చెందవలసిన ఆగత్యంలేదని కాంబోడియా అధినేత ప్రిన్స్‌నరోదం సిహనౌక్, నేటి రాత్రి తమ గౌరవార్థం రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ఇచ్చిన విందు సందర్భంలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

భారతదేశంలో 15 రోజుపాటు అధికారికంగా పర్యటించడానికి ప్రిన్స్ సిహనౌక్ నేడు ఇక్కడకు వచ్చారు.

రాష్ట్రపతి తమ గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ కాంబోడియా అధినేత ఇంకా ఇలా అన్నారు: "ఎంత దివ్యజ్ఞానంతో కూడిన విధానాన్ని అనుసరించినా, ఇంట, బయట కూడా ఎట్టి చిక్కులూరాకుండా ఒక దేశాన్ని అది కాపాడుతుందని అనుకునేవీలు లేదు. పబుపురు మిత్రులు కల మాదేశమే, ఇరుగు పొరుగు రాజ్యాలతో స్నేహ సంబంధాలు నిర్వహించుకు రాలేకపోతోంది."

"భారతదేశం తనకు చేసిన ఉపకారాన్ని కాంబోడియా ఎన్నడూ మరచిపోలేదు. మా నాగరకత చరిత్ర సింధూనదీ మత విశ్వాసాలు, సాంకేతిక విజ్ఞానం భారతదేశం సమకూర్చినవి. మన ఉభయదేశాల మధ్యకల ఈ బంధాలు భవిష్యత్తులో ప్రముఖమైన పాత్ర నిర్వహించగలవని నేను విశ్వసిస్తున్నాను. భారత మహాజాయకుడు శ్రీ నెహ్రూకు వ్యక్తిగతంగా నేను ఎంతో ఋణపడి ఉన్నాను. ఆయన పద్ధతులను ప్రభోధాలను, సంప్రదాయాలను అనుసరించే, మా దేశం స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకునేందుకు నేను తగు విధానాన్ని రూపొందించగలిగాను."

డా॥ రాధాకృష్ణన్ ప్రిన్స్ సిహనౌక్‌కు ఆయన భార్యకు స్వాగతంచెబుతూ, కాంబోడియా అధినేత నాయకత్వానికి జోహార్లు అర్పించారు. "ఏదో ఒక కూటమిలో సభ్యత్వంకల దేశాలమధ్య ఉంటున్న మీ పరిస్థితి చాలా క్లిష్టమైనది. ఎంతో నైపుణ్యతో, ధైర్యముతో మీరు తటస్థవిధానాన్ని అనుసరిస్తూ, ఇరుగుపొరుగుదేశాలకు యథాశక్తి సహాయపడుతున్నారు."

లావోస్ విషయమై జరిగిన జినీవా సమావేశంలో కాంబోడియా ప్రముఖమైన పాత్ర నిర్వహించి, ఆదేశం తాటస్థ్యాన్ని నిలుపడానికి తోడ్పడిందని కూడా డా॥ రాధాకృష్ణన్ ప్రశంసించారు.

శ్రీ సిహనౌక్ నాంపెన్‌నుంచి భారతదేశానికి బయలుదేరి వచ్చేముందు, భారత ప్రజలకు కానుకగా 100 టన్నుల బియ్యం భారత రాయబారి కార్యాలయానికి అందజేశారు.

త్వరలో [illegible] విమా[illegible] రాక

అర్. [illegible] ప్రకటన

అర్. [illegible], జనవరి 25: అర్థిక సహకారాలకు సంబంధించి సోవియట్ వాణిజ్యవర్గం [illegible]లో జరిపిన సంభాషణల ఫలితాలను భారత విదేశవ్యవహారాలశాఖ కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ నేడు తమ సంతృప్తి తెలిబుచ్చారు.

శ్రీ నెహ్రూ సోవియట్ ఆహ్వానంపై గత వారమే రష్యావచ్చారు. నేడు భారత రాయబార కార్యాలయంలో జరిగిన ఒక విలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ భారత్-సోవియట్‌ల మధ్య తగవులాడుకోవలసిన సమస్య అంటూ ఒక్కటయినా లేదన్నారు. అన్నిరంగాలలోను ఉభయ దేశాలమధ్య మరింత సన్నిహిత సంబంధాలు నెలకొల్పుకోవడమే సమస్యగా పేర్కొన్నారు. రష్యాతో అర్థిక సహకారం నెరపడం భారత్‌కు చాలా ముఖ్యమని వారు హర్షించారు. జాతీయ పరిశ్రమను నిర్మించడానికే సోవియట్ సహాయం ఉద్దేశించబడిందని చెప్పారు.

శ్రీ ఆర్. కె. నెహ్రూ ఈ గోష్ఠిలో ఇంకా ఇలా చెప్పారు:

"సోవియట్ సహాయంతో భారతదేశంలో ప్రస్తుతం 15 భారీ పారిశ్రామిక సంస్థలు నిర్మాణమవుతున్నాయి. దీర్ఘకాలం వాణిజ్య వప్పందం చేసుకోవడానికి ఒక వాణిజ్యప్రతినిధి వర్గం ఢిల్లీకి త్వరలోనే వెడుతుంది. రెండు దేశాలమధ్య వాణిజ్యం ఈ ఏడాది 100కోట్ల రూబుళ్ళ నిలువకు పెరుగుతుంది."

"రష్యా భారతార్థికాభివృద్ధి పథకాలపట్ల సానుభూతినిచూపింది చతుర్థ ప్రణాళికల్యాన్ని పాధనకుతోడ్పడగలదని భావిస్తున్నాము."

"భారత-చైనా సరిహద్దుతగాదా శాంతియుతంగానే పరిష్కారం కాగలదని ఆశిస్తున్నాము."

'భారతదేశం అనుసరించే శాంతి, సహజీవన, కూటాలలోనేరని విధానములు రష్యాలో బాగా అర్థంచేసుకున్నారు. ఇదిపరీక్షకునిలబడ గలిగింది.'

"తయారయిన సరుకులు పారిశ్రామిక సామగ్రి ఇచ్చి కేవలం ముడిపదార్థాలను భారత్ నుంచి రాబట్టాలని కొన్ని దేశాలు ఇటీవలే ప్రయత్నించడం చాలా విచారకరం. రష్యాతో భారతదేశం చేసుకోబోయే క్రొత్త వాణిజ్య వప్పందా న్నమనరించి రష్యాకు బ్లేడు, రేజర్లు, వస్త్రాలు, విద్యుత్ సామగ్రివంపటం, జరుగుతుందని ఆశించవచ్చు."

"భారత వాణిజ్యపరిశ్రమల, సాంస్కృతిక వ్యవహారాల శాఖల మంత్రులు వచ్చే నేడు ప్రారంభంలోనే రష్యాకు రావచ్చు. భారతీయ వస్తువుల ప్రదర్శనకూడా అదే సమయంలో ఏర్పాటుచేసే అవకాశంవున్నది."

"ఒక సాంస్కృతిక నిర్మాణ ప్రతినిధిని ఇక్కడి రాయబారకార్యాలయంలో వచ్చేమార్చిలో నియమించబోతున్నాం. పి. టి. ఐ. శాశ్వతవిలేఖరి కూడా ఒకరు ఇక్కడ వుంటారు."

'మిగ్'ల కర్మాగారం: రష్యన్ నిపుణుల ప్రయాణం

"రష్యన్ మిగ్ విమానాలు భారత్‌కు బయలుదేరుతున్నవి. ఇవి ఏరోజయినా బొంబాయి చేరుకుంటాయి."

"మిగ్‌ల కర్మాగారస్థాపనకు రష్యా మాట ఇచ్చింది. త్వరలోతన నిపుణులను పంపిస్తుంది. ఈ కర్మాగారం నిర్మాణం 18 నెలలు లేక రెండేండ్లలో పూర్తిగావచ్చు. ఈ కర్మాగారస్థాపన నిర్ణయం జరిగి 18 నెలలయినది. ఇప్పటాలుకు పనిలో అంత ఆలస్యంగాని తొందరగాని జరుగలేదు. మిగ్‌ల శిక్షణపొందిన భారతీయులేదకులు మాతృదేశం తిరిగి చేరుకున్నారు. మరికొందరు రష్యాలో శిక్షణకు రావచ్చు."

బిచ్చగాళ్ల వధ

రయోడి జెనిరో, జనవరి 26: ఈ నగరంలో పోలీసులు బిచ్చగాళ్లను వధించి, శవాలను తాళ్లలో పారవేస్తున్నారని, ఇక్కడ పత్రికలలో వార్తలు వెలువడ్డాయి.

ఒక బిచ్చగాడు తప్పించుకుని, జరుగుతున్న దేమిటో బయటపెట్టిన తరువాత, ఒక పోలీసు ఈ హత్యాకాండలో తనప్రాత వివరించాడు.

"గేనన్‌బరా" అనే రాష్ట్రంలో ఒకపోలీసులు ముఠా కొన్నివత్యేక కేంద్రాలకు బిక్షకులను తీసుకొని పోవడానికి బడులు, వాళ్లను చంపి వేస్తున్నారని పత్రికలు వెల్లడించాయి. అప్పుడే యూడుకనాలు రయోగార్డానదిలో కన్పించాయట. ఇంకా అనేకమందిని ఈవిధంగా హతమార్చినట్లు అనుమానిస్తున్నారు.

చక్కెర వ్యాపారస్తులకు లైసెన్సులు

హైదరాబాద్, జనవరి 25: ఆంధ్రప్రదేశ్ గవర్నరు నేడు పంచదార వ్యాపారస్తులకు లైసెన్సులకు సంబంధించిన వుత్తర్వు జారీ చేశారు.

జీవితావసర వస్తువుల చట్టము క్రింద జారీ అయిన ఈ ఉత్తర్వు అసాధారణ గెజెట్‌లో ప్రకటించబడింది.

ఈ ఉత్తర్వు ననుసరించి లైసెన్సు షరతులకు భిన్నంగా వ్యక్తి వ్యాపారము చేయుటకు వీలులేదు. 50 క్వింటాళ్లకు మించిన సరుకు నిల్వచేసేవారు వ్యాపారస్తులు క్రిందకు వస్తారు.

బస్సు ప్రమాదం: 59 గురికి గాయాలు

అలహాబాదు, జనవరి 26: ఉత్తరప్రదేశ్ ప్రభుత్వబస్సు నిన్న అలహాబాద్ జఫ్పుర్‌పూర్ రోడ్డులో ఒకచెట్టుకు గుద్దుకొన్న ఫలితంగా 59 మంది గాయపడ్డారు. వీరిలో కొందరికి తీవ్రగాయాలు తగిలాయి.

ప్రతివాదనలు ఆమోదించాలి

ఆచార్యభావే హితవు

కలకత్తా, జనవరి 23: భారత చైనా తగాదా పరిష్కారానికి కొలంబో ప్రతిపాదనలను ఆమోదించవలసిందిగా ఆచార్య వినోబా భావే విజ్ఞప్తి చేశారు. బీరభూం జిల్లా నాగ రుపద్ద జరిగిన ప్రార్థన సమావేశంలో ప్రసంగిస్తూ భావే ఇలా అన్నారు:

"కొందరు ఈ ప్రతిపాదనలు అంగీకరించవద్దని అంటున్నారు. బహుశా చైనావారుకూడా కొందరు దీనికి వ్యతిరేకమే. ఎవరయితే అవతలి వారు తమ వాదనలను పూర్తిగా అంగీకరించి వీరాలని పట్టుపట్టుతారో వారు విశ్వశాంతికు కుయోకారకాని ధోరణిని ప్రదర్శిస్తున్నారని అనుకోవలసివస్తుంది."

"ప్రతిపాదనలు ఆమోదించడం మంచిదే. మొండిపట్టు తగదని వాతోటివారి నావిజ్ఞప్తి. చైనా-భారత్‌లు శాంతంగా ఇరుగుపొరుగులు. కనుక మొండిపట్టు ఉభయులకు పనికి రాదు."

యుగోస్లావియా సలహా

చర్చలద్వారా పరిష్కారం తీసుకోవడానికి ఈ ప్రతిపాదనలు ప్రాతపదిక కాగలవని యుగోస్లావియా ప్రభుత్వ ప్రతినిధి ఒకరు బెల్‌గ్రేడ్‌లో నిఖిలులలో అన్నారు. భారతచైనా పరిష్కారానికి దారితీసేట్లుగానే వున్నదని సంతృప్తి వెలిబుచ్చారు. ఇక ఆసియాలోకంకూడా అత్యంతరాలు లేకుండా ఆ మోదిస్తుందని ఆశించవచ్చునన్నారు.

14 కారెట్ల వన్నెకు మించిన నెక్లెస్‌లు

మడపేటలో ఎక్సైజు శాఖోద్యోగుల స్వాధీనం

రాజమండ్రి, జనవరి 27: కేంద్ర ఎక్సైజుశాఖ ప్రత్యేకోద్యోగులు యీనెల 22 వ తారీఖున యిక్కడి 22 మైళ్లలో మండపేటలో కొన్ని బంగారునగల అంగళ్లు, స్వర్ణకారుల అంగళ్లు తనిఖీచేసి 44 గ్రాముల బరువుకల 2 బంగారు నెక్లెస్‌లు స్వాధీనపరచుకున్నారు.

14 కారెట్ల వన్నెకంటే మించిన వన్నెకల బంగారంతో తయారుచేస్తుండగా యీ రెండు నెక్లెస్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తున్నది.

నెల్లూరులో టెలిప్రింటర్

నెల్లూరు, జనవరి 26: నెల్లూరులో టెలిప్రింటర్‌కు టెలిగ్రాఫ్‌మాస్టర్ శ్రీ జి. బల్వంతరావు ప్రారంభోత్సవం చేశారు. (స్వ. వి.)

నేపాల్ భారత్‌ల మధ్య సుహృద్భావం

మహేంద్రవ్యాఖ్య: పెకింగ్‌లో యుద్ధ సన్నాహమే లేదని తులసిగిరి స్తోత్రం

లక్నో, జనవరి 27: భారత్, నేపాల్‌ల మధ్య సుహృద్భావ సంబంధాలు చాలా వృద్ధి చెందినవని, ఎవరో కొద్దిమంది ఉభయ దేశాలమధ్య అపార్థాల సృష్టికి యత్నించారని మహేంద్రరాజు నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో పేర్కొన్నారు.

నేపాల్‌పై చైనా-భారత్‌సంఘర్షణ ప్రభావమేమిటని ఒక విలేఖరి ప్రశ్నించగా ఎటువంటి సంఘర్షణా నేపాల్‌కు ఆనందదాయకం కాదన్నారు. అయినా భారత్, చైనాలమధ్య నడుస్తున్నది ఆ రెండుదేశాలకు సంబంధించినదేనన్నారు.

మహేంద్రభూపతి సపత్నీ సమేతంగా రెండురోజులపాటు వ్యక్తిగతపర్యటనలో యిక్కడ వుండి, ఈ మధ్యాహ్నమే ఖట్మండూకు తిరిగి వెళ్ళారు. అంతకు కొద్దిసేపుముందు, నివాసాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో నేపాల్ రాజు ముచ్చటిస్తూ భారత్‌పై సదభిప్రాయంతో తిరిగి వెడుతున్నానన్నారు,

భారత్-నేపాల్‌లమధ్య సంబంధాలు వృద్ధి చెందినవా? అని ఒక విలేఖరి ప్రశ్నించగా ఉభయదేశాలమధ్య ప్రత్యేకమైన విభేదా లేమీ లేవన్నారు.

భారత్ - నేపాల్‌ల సంయుక్త నిర్మాణం గండక్‌కాల్వ పథకం ఏదశలోవుంది? అన్న ప్రశ్నకు బదులుపలుకుతూ వర్షబుతువు ప్రారంభమయ్యే లోగానే పని ప్రారంభం కాగలదని అనుకొంటున్నామన్నారు,

పార్లమెంటు

ఎన్నికైన ప్రతినిధులతో పార్లమెంటు నిర్మాణం ఎప్పుడు సాధ్యమవుతుందనగా ఈ విషయమై రాజ్యాంగం సుస్పష్టంగా వున్నదన్నారు. వచ్చే ఏప్రిల్‌కు మొదటి జాతీయ పంచాయితీ నిర్మాణం జరుగగలదని, తదనంతరం పార్లమెంటరీ విధానాలను సరణ ప్రారంభం కాగలదని చెప్పారు.

రాజకీయ ఖైదీల విడుదలగురించి కాని, శిక్ష తగ్గింపు గురించికాని ప్రస్తుతం ఆలోచించడమే లేదని ఇంకొక ప్రశ్నకు మహేంద్ర జవాబిచ్చారు.

చైనా-నేపాల్ సరిహద్దు సమస్య

తులసిగిరి వెల్లడి

ఖట్మండూ, జనవరి 27 నేపాల్, చైనా సరిహద్దు సమస్యకు సంబంధించిన అన్ని అంశాలూ యిప్పటికి సంతృప్తికరంగా పరిష్కారమైనట్లు విదేశాంగమంత్రి డాక్టర్ తులసిగిరి నేడిక్కడ వెల్లడించారు.

చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్‌యీ అధ్యక్షుడు పెకింగ్‌వెళ్ళి, చైనా నేపాల్ సరిహద్దు ఒప్పందం పకటించే సంతకం చేసి వచ్చిన డాక్టర్ గిరి విలేఖరులతో ముచ్చటిస్తూ క్యూన్యిస్టు చైనా ప్రజలకు నేపాల్‌రాజు అన్నా, ప్రజలన్నా అమిత గౌరవమన్నారు.

చైనాలో యుద్ధవన్నాహాలేవీ కన్పించలేదని ఇంకొక ప్రశ్నకు జవాబిచ్చారు.

చైనా నాయకులు నేపాల్ అభ్యుదయం పట్ల ఆసక్తి చూపుతున్నట్లు తెలియజేశారు.

పాక్-నేపాల్ వాణిజ్యం భారత్‌కు దెబ్బకాదు

ఖట్మండూ అభిప్రాయం

కరాచీ, జనవరి 27: పాకిస్తాన్ - నేపాల్ వాణిజ్య ఒప్పందం భారత్‌కు కాని, మరేయితర దేశానికి కాని నష్టం వాటిల్లదనునే ఉద్దేశంతో జరుగుతున్నట్టిది కాదని నేపాల్ వాణిజ్య ప్రతినిధిచర్లం నాయకుడు శ్రీ వేదాన ర్‌ఝా అన్నారు.

పాకిస్తాన్, నేపాల్‌ల మధ్య సుహృద్భావ వృద్ధిని ఆశించి ఒప్పందాన్ని రూపొందించామని నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

ఉభయదేశాల ప్రతినిధులు సమావేశమై సంబంధాలు సరిచేసికోగా పరిష్కారం తప్పనిసరి అవుతుందని తెలుస్తున్నది.

అయూబ్ నేపాల్ సందర్శనం

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ వచ్చే మార్చిలో కాని, ఏప్రిల్‌లోకాని నేపాల్ సందర్శించవచ్చునని పాక్ ఉన్నతాధికారి ఒకరు నేడు వెల్లడించారు.

నేపాల్ వాణిజ్య ప్రతినిధివర్గం లాహోర్, పెషావర్‌లుకూడా సందర్శించి జనవరి 31 వ తేదీన విమానంలో న్యూఢిల్లీ వెడుతుంది.

విదేశాలలో రిపబ్లిక్ దినోత్సవం

జెర్సీ గేట్, జనవరి 26: 'భారత్ అనుసరిస్తున్న శాంతి, అంతర్జాతీయ సహకారవిధానములు ప్రపంచంలో ఆ దేశానికి ప్రతిష్ఠను పెంపొందించి అంతర్జాతీయ సంబంధాల అభివృద్ధికి దోహదమైనాయని' యుగోస్లావ్ వార్తాసంస్థ తాంజాగ్ రాజధాని విలేఖరి నేడు అన్నారు.

రిపబ్లిక్ దినోత్సవము సందర్భమున ఒక వ్యాఖ్యానములో తటస్థరాజ్యంగా భారతదేశమునకు స్థాయి చిక్కినట్లు ఆ విలేఖరి అన్నారు.

"సాస్థవమైనఅర్థికపునాదులువేసుకుంటే భారతదేశము స్వతంత్రముగా అభివృద్ధిఅయ్యే అవకాశాలు వున్నాయి. పారిశ్రామిక, వ్యవసాయోత్పత్తిని అధికము చేసుకున్నప్పుడు విదేశ సహాయంమీద ఎక్కువగా ఆధారపడవలసిన అవసరం వుండదు" అని చెప్పారు.

కరాచీలో

కరాచీలోని భారతపౌరులు ఇవాళ ఉదయం 'ఇండియా హౌస్'లో 14-వ రిపబ్లిక్ దినోత్సవము జరుపుకున్నారు. పతాకావిష్కరణ జరిగిన తరువాత భారత రాయబారి శ్రీ జి. పార్థసారథి విదేశాలలోని భారతీయులకు రాష్ట్రపతి ఇచ్చిన సందేశాన్ని చదివి వినిపించారు. పాకిస్తాన్ అధ్యక్షుడు కయూంఖాన్ రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌కు రిపబ్లిక్‌దిన శుభాకాంక్షలను కూడా పంపివున్నారు.

ఢాక్కాలో డిప్యూటీ హైకమిషనర్ రిపబ్లిక్‌దినోత్సవము జరిపించారు. ప్రథమ కార్యదర్శి రాష్ట్రపతి సందేశమును చదివారు. అత్యధికసంఖ్యలో ప్రతినిధులు ఈ సందర్భంగా రిపబ్లిక్‌దినోత్సవ సత్కారము విరజిమ్మబడింది.

బర్మాలో

రంగూన్‌లోని భారతీయులు ఇవాళ ఉదయం భారతరాయబారి నివాసము ప్రాంగణములో సమావేశము పతాకావందనము జరిపారు.

మన రాయబారి శ్రీ ఆర్. ఎస్. మణి విదేశశాలోని భారతీయులకు రాష్ట్రపతి సందేశమును చదివి వినిపించారు. జనరల్ నెవిన్ రాష్ట్రపతికి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు.

చైనా - భారత్ తగాదా శాంతియుత పరిష్కారమునకు ముక్తిపూర్వకముగా, సుహృద్భావముతో యత్నించినందుకు రాయబారి శ్రీమణి బర్మా ప్రభుత్వానికి కృతజ్ఞత తెలిపారు. కొలంబో సమావేశాలలో బర్మా భారత్‌కు వ్యతిరేకంగా వున్నట్లు వచ్చిన వుకార్లను శ్రీమణి ఖండించి అవన్నీ ఆధార రహితమైనవని అన్నారు.

భారత్‌వలెనే బర్మాకూడ శాంతియుత సహజీవనమును కాంక్షించే తటస్థరాజ్యమేనని అన్నారు.

కొలంబోలో

